## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 264 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## రాష్ట్రానికి పరిశ్రమలు రావడం..
# వైకాపాకు ఇష్టం లేదు

- విశ్వసనీయత ఉన్న ఐదు కంపెనీలకు 99 పైసలకు భూములు ఇచ్చాం
- వారి నుంచి కప్పు టీ మాత్రమే తీసుకున్నా
- ఉర్సాకు 99 పైసలకే భూములు ఇవ్వలేదు
- నిరూపిస్తే.. రాజీనామా చేస్తా
- మండలిలో మంత్రి లోకేశ్ సవాల్



అమరావతి: విశాఖపట్నంలో ఐటీ కంపెనీలకు 99 పైసలకే భూములు కేటాయించే అంశం మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య సవాళ్లు.. ప్రతిసవాళ్లకు దారితీసింది. భూముల కేటాయింపు వెనుక లాలూచీ ఏంటో చెప్పాలని వైకాపా ఆరోపించింది. దీనిపై మంత్రి లోకేశ్ ఘాటుగా స్పందించారు. 'భూముల కేటాయింపులో లాలూచీ పడాల్సిన అవసరం మాకు లేదు. యువతకు ఉపాధి కల్పించాలనే ఇదంతా చేశాం. నన్ను విమర్శించాలనుకుంటే ఒక్క విషయం ఉంది. నేను బాంబేహౌస్‌కు వెళ్లి.. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిశా. వారు కప్పు టీ ఇచ్చారు. కాగ్నిజెంట్ కార్యాలయానికి వెళ్లినప్పుడు వాళ్లు నాకు ఒక కప్ కేక్ ఇచ్చారు. దావోస్‌లో వారి కార్యాలయానికి నా పుట్టినరోజున వెళ్లాను. వారు కప్ కేక్‌లో.. క్యాండిల్ పెట్టి నాతో బ్లో చేయించారు. ఇంతకుమించి నేను లబ్ధి పొందినట్లు వైకాపా నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని ఘాటుగా సమాధానమిచ్చారు. విశ్వసనీయత ఉన్న ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించామని.. వాటిద్వారా 65వేల మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

పరిశ్రమలకు భూముల కేటాయింపుపై వైకాపా ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. మంత్రి సమాధానం ఇస్తుండగా వైకాపా ఎమ్మెల్సీలు అరుపులతో సభలో గందరగోళం సృష్టించారు.

**నేడు దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో..**

25.3% ఏపీకి వస్తున్నాయని లోకేశ్ చెబుతుంటే.. వైకాపా ఎమ్మెల్సీలు '23' అంటూ (గతంలో తెదేపా గెలుపొందిన స్థానాల సంఖ్య) నినాదాలు చేశారు. లెక్కల్లోకి వెళ్తే 151 కాస్తా 11 అయ్యింది. దీనిపైనా చర్చిద్దామా? అంటూ మంత్రి విమర్శించారు. మంత్రి వివరణ ఇస్తున్నా పట్టించుకోకుండా వైకాపా సభ్యులు వాకౌట్ చేశారు.

**ఆరో కంపెనీకి ఎక్కడ ఇచ్చామో నిరూపించాలి**

'ఉర్సా కంపెనీకి 99 పైసలకే భూములు ఇచ్చామని వైకాపా ఎమ్మెల్సీలు ఆరోపిస్తున్నారు. దీన్ని నిరూపించాలి. టీసీఎస్,

మిగతా2లో

## ప్రధాని మోదీ స్ఫూర్తి

'ప్రధాని నరేంద్రమోదీ నాకు స్ఫూర్తి. టాటా సంస్థ నానో కార్ల తయారీ కేంద్రం తొలుత పశ్చిమబెంగాల్‌లో ఏర్పాటుచేయాలని భావించింది. రాష్ట్రప్రభుత్వం భూములిచ్చేందుకు ఆసక్తి చూపలేదు. ఆనాటి గుజరాత్ సీఎం నరేంద్రమోదీ ఫోన్లో టాటా సంస్థ ప్రతినిధులతో మాట్లాడి.. 99 పైసలకే భూములిస్తామని చెప్పి పరిశ్రమను గుజరాత్‌కు తీసుకెళ్లారు. దీంతో అక్కడ మొత్తం ఎకోసిస్టమ్ ఏర్పడింది. దాన్ని ఆదర్శంగా తీసుకుని విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం' అని పేర్కొన్నారు.

**మాధవరావుకు బీపీ పెరిగింది**

'వైకాపా ఎమ్మెల్సీ మాధవరావు గతంలో బాగానే ఉండేవారు. ఆయనకు ఇప్పుడు బీపీ పెరిగినట్లుంది. ఆయనకు బీపీ బిళ్లలు ఇవ్వండి. అప్పుడు చెప్పింది ఓపికగా వింటారు' అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు.



## జాహ్నవి కుటుంబానికి పరిహారంగా రూ.262 కోట్లు

- 2023లో అమెరికాలో పోలీసు అధికారి కారు ఢీకొని మృతి చెందిన ఆదోని యువతి
- రాజీ ఒప్పందానికి వచ్చిన సియాటెల్ అధికారులు

సియాటెల్: అమెరికాలో పోలీసు అధికారి నిర్లక్ష్యానికి ప్రాణాలు కోల్పోయిన తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమె కుటుంబానికి 29 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.262.75 కోట్లు) పరిహారం చెల్లించేందుకు సియాటెల్ స్థానిక ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

మిగతా2లో



## కేంద్ర నిధులపై సీఎం చంద్రబాబు ఫోకస్..
### అధికారులకు కీలక ఆదేశాలు

- కేంద్ర బడ్జెట్ 2026-27 కేటాయింపులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కేంద్ర పథకాలతో అదనపు నిధులు సాధించాలని అధికారులకు ఆదేశం
- ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ కారిడార్, పల్నాడు టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు సూచన
- గత ప్రభుత్వ వైఫల్యంతో నిధుల వినియోగంలో సమస్యలు తలెత్తాయని వ్యాఖ్య
- అమరావతిలో సెమీకండక్టర్, హెల్త్ సిటీ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని నిర్దేశం

మిగతా2లో

## మోదీ విదేశీ పర్యటనల ఖర్చు
# 462.58 కోట్లు

- 2021-2025 మధ్య 43 దేశాల సందర్శన
- అమెరికా పర్యటనలకే అత్యధిక వ్యయం



ప్రధాని మోడీ విదేశీ పర్యటనలపై అయ్యే ఖర్చుపై కేంద్ర ప్రభుత్వం కీలక గణాంకాలను వెల్లడించింది. 2021 నుండి 2025 మధ్య కాలంలో అంటే గత నాలుగేళ్లలో ప్రధాని చేసిన విదేశీ ప్రయాణాల కోసం భారత ఖజానా నుండి సుమారు రూ. 462.58 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారిక గణాంకాలు పేర్కొంటున్నాయి. మొత్తం 43 దేశాలను సందర్శించి, అంతర్జాతీయ వేదికలపై దౌత్య సంబంధాల బలోపేతానికి కృషి చేశారు.

మిగతా2లో

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి
### లోక్‌సభలో బీజేపీ ఎంపీ తీర్మానం

రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవే శపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పదోవ పట్టిం చారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.



2లో



## కార్మిక సమ్మెకు మిశ్రమ స్పందన
### అమృత్‌సర్‌లో కార్మిక సంఘాల ఆందోళన

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపిస్తూ గురువారం కార్మిక సంఘాల సంయుక్త ఫోరం నిర్వహించిన దేశవ్యాప్త సమ్మెకు మిశ్రమ స్పందన లభించింది. ప్రజా జీవనానికి పెద్దగా ఇబ్బంది కలగలేదు. కార్మిక సంఘాలు గేట్ మీటింగ్‌లు, ప్రదర్శనలు నిర్వహించాయి. కొన్నిచోట్ల సమ్మెకు సంఘీభావంగా విధులకు ఆలస్యంగా హాజరయ్యారు.

మిగతా2లో

## మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం

- వైసీపీ నేతలపై అచ్చెన్నాయుడు ఫైర్
- పరిశ్రమల ఏర్పాటుపై ద్వంద్వ వైఖరి అంటూ విమర్శలు
- భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని ప్రశ్న



## బొత్స వర్సెస్ మంత్రి పార్థసారధి

- 15% మందికి తల్లికి వందనం అందడం లేదు: బొత్స
- తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ అందరికీ ఇస్తున్నాం
- ఎవరికైనా రాకుంటే.. అప్పీల్ చేసుకోవచ్చు
- శాసనమండలిలో మంత్రి పార్థసారథి వెల్లడి

మిగతా2లో


గవర్నర్ ప్రసంగంలో లేని అంశాలను వైకాపా సభ్యులు ప్రస్తావిస్తున్నారని మంత్రి కె.పార్థసారథి శాసనమండలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్సీలు తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాల లబ్ధి అందరికీ అందడం లేదని చెప్పడం ఇరు పార్టీల సభ్యుల మధ్య వాదోపవాదాలకు దారితీసింది. తల్లికి వందనం పథకం అందరికీ ఇవ్వలేదని, 15 శాతం మందికి ఇంకా అందాల్సి ఉందని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



## నువ్వు ఇండియా వచ్చే వరకు విచారణ జరగదు
### విజయ్ మాల్యాకు తేల్చి చెప్పిన కోర్టు

ఇండియా నుంచి వెళ్లిపోయి.. విదేశాల్లో ఉంటూ తన కేసులను సవాల్ చేయలేరని.. ఇండియా వచ్చే వరకు కేసులపై విచారణ జరగదని స్పష్టం చేసింది ముంబై హైకోర్టు. 2026, ఫిబ్రవరి

మిగతా2లో



## హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాలాజి ప్రమాణం

**ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్**

హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాలాజి మెడమల్లి ప్రమాణం చేశారు. మొదటి కోర్టు హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఆయనతో ప్రమాణం చేయించారు. అదనపు

మిగతా2లో



## బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీఎన్‌పీ ప్రభంజనం..
# ప్రధానిగా తారిక్ రెహమాన్!



- బంగ్లాదేశ్ జాతీయ ఎన్నికల్లో బీఎన్‌పీకి సంపూర్ణ మెజారిటీ
- ప్రధానిగా పగ్గాలు చేపట్టనున్న తారిక్ రెహమాన్
- 2024 ప్రజా ఉద్యమం తర్వాత జరిగిన తొలి ఎన్నికలివి
- ప్రధాన ప్రతిపక్షంగా నిలవనున్న జమాతే ఇస్లామీ
- రాజ్యాంగ సంస్కరణలకూ ప్రజల ఆమోదం

మిగతా2లో

# మోదీ విదేశీ పర్యటనల ఖర్చు 462.58 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12: గత నాలుగేళ్లలో (2021 2025) ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.462.58 కోట్లు వ్యయం చేసినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ కాలంలో ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వ్యూహాత్మక భాగస్వామ్యాల విస్తరణ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనడం వంటి లక్ష్యాలతో ఈ పర్యటనలు నిర్వహించినట్లు కేంద్ర వర్గాలు పేర్కొంటున్నాయి.

**అమెరికా పర్యటనలకే అత్యధిక ఖర్చు**

మొత్తం వ్యయంలో అత్యధికంగా అమెరికా పర్యటనలకే ఖర్చు అయినట్లు సమాచారం. నాలుగు సార్లు అమెరికా సందర్శనలకు సుమారు రూ.74.4 కోట్లు, అంటే మొత్తం వ్యయంలో దాదాపు 16శాతం ఖర్చు చేశారు. 2023 జూన్లో అమెరికా పర్యటనకు రూ.22.8 కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్లో జరిగిన అమెరికా సందర్శనకు రూ. 19.6 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడైంది. ఈ పర్యటనల్లో క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితి సమావేశాలు, ద్వైపాక్షిక చర్చలు ప్రధాన అజెండాగా నిలిచాయి.

**జపాన్, ఫ్రాన్స్ తర్వాతి స్థానాల్లో**

వ్యయంపరంగా జపాన్, ఫ్రాన్స్ దేశాలు తర్వాతి స్థానా ల్లో ఉన్నాయి. ఈ రెండు దేశాల పర్యటనలకు కలిపి మొ త్తం వ్యయంలో సుమారు 9 శాతం ఖర్చు చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. 2025లో ఫ్రాన్స్ పర్యటన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలిచినట్లు సమాచారం. ప్రధాని ఒక్కరే పాల్గొన్న ఈ పర్యటన కోసం సుమారు రూ.25.5 కోట్లు వ్యయం చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్లో పాల్గొనడమే కాకుండా, మార్సెయిల్లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2021 2025 మధ్య కాలంలో అమెరికా, యుఎఇ, జపాన్ దేశాలను ఒక్కోటి నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్సు మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలను రెండుసార్లు చొప్పున సందర్శించినట్లు వివరాలు చెబుతున్నాయి.

**విమర్శలు ఉ సమర్థనలు**

దౌత్య సంబంధాల బలోపేతం, పెట్టుబడుల ఆహ్వానం, రక్షణ, వాణిజ్య, సాంకేతిక రంగాల్లో భాగస్వామ్యాల పెంపు లక్ష్యంగా ఈ పర్యటనలు నిర్వహించినట్లు ప్రధాని మోదీ పలుమార్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత స్థాయిని పెంచడంలో ఈ విదేశీ పర్యటనలు కీలకమని ప్రభుత్వ వర్గాలు వాదిస్తున్నాయి. అయితే, విదేశీ పర్యటనలపై భారీగా ఖర్చు అవుతున్న నిధులపై ప్రతిపక్షాలు గతంలోనే ప్రశ్నలు లేవనెత్తాయి. దేశంలో ఇప్పటికీ పేదరికం, నిరుద్యోగం, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు కొనసాగుతున్న తరుణంలో ఈ వ్యయంపై పునఃపరిశీలన అవసరమని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిధులను ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు మళ్లిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని వారు సూచిస్తున్నారు..

ఆర్థికంగా సమర్థవంతంగా ఉన్నాయనే అంశంపై రాజకీయ ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చులపై పూర్తి స్థాయి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ప్రతి పర్యటన ఫలితాలపై వైట్పేపర్ విడుదల చేయాలని కొందరు రాజకీయ నేతలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో విదేశీ పర్యటనల ప్రణాళికలో ఖర్చు-లాభవిశ్లేషణను స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశ ప్రయోజనాల కోసం నిర్వహించే విదేశీ పర్యటనలు ఎంతవరకు వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

# కేంద్ర నిధులపై సీఎం చంద్రబాబు ఫోకస్.. అధికారులకు కీలక ఆదేశాలు

కేంద్ర బడ్జెట్ 2026-27లో రాష్ట్రానికి కేటాయించిన నిధులు, ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. కేంద్రం నుంచి గరిష్టంగా నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు పక్కా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు పలు కీలక సూచనలు చేశారు.కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయగలిగితేనే, అదనపు నిధులు పొందే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు ఖర్చు చేయకపోవడంతో పథకాలు నిర్వీర్యమయ్యాయని, యుటిలిటీ సర్టిఫికెట్ల విషయంలోనూ సమస్యలు వచ్చాయని ఆయన గుర్తుచేశారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్రం ప్రకటించిన రేర్ ఎర్త్ కారిడార్‌ను శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ జిల్లాల్లో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, పల్నాడు ప్రాంతంలో మెగా టెక్స్‌టైల్ పార్కు, తిరుపతిలో స్పోర్ట్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్, హిందూపురంలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ తయారీ యూనిట్‌ను ప్రతిపాదించాలని సూచించారు.

ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద అమరావతిలో సెమీ కండక్టర్ డిజైన్ ప్రాజెక్టులు చేపట్టాలని, రాజధానిలోని హెల్త్ సిటీలో 'హీల్ ఇన్ ఏపీ' విధానంలో మెడికల్ టూరిజం ప్రాజెక్టులను ప్రోత్సహించాలని తెలిపారు. కేంద్రం మంజూరు చేసిన 1000 ఎలక్ట్రిక్ బస్సులను సద్వినియోగం చేసుకుని, మరిన్ని బస్సులను సాధించాలని ఆదేశించారు.

# మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం

వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.

# హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా బాలాజి ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

న్యాయమూ ర్తిగా బాలాజి నియామకంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీ) పార్థసారథి చదివి వినిపించారు. ప్రమాణం చేసిన అనంతరం జస్టిస్ రవినాథ్ తిల్హరితో కలిసి జస్టిస్ బాలాజి కేసులను విచారించారు. జస్టిస్ బాలాజి రాకతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కు చేరింది. ప్రమాణ స్వీకారోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు, జస్టిస్ బాలాజి కుటుంబసభ్యులు, రిజిస్ట్రార్లు, న్యాయవాదులు, ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివ ప్రతాప్, పీపీ మెండ లక్ష్మీనారాయణ, అదనపు సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు న్యాయవాదుల సంఘం ఇన్‌ఛార్జి అధ్యక్షుడు రఘువీర్, కోర్టు సిబ్బంది హాజరయ్యారు. జస్టిస్ బాలాజిని పలువురు న్యాయవాదులు, బంధువులు, శ్రేయోభిలాషులు కలిసి అభినందనలు తెలిపారు.

కీలక కేసుల్లో వాదనలు వినిపించిన అనుభవం: జస్టిస్ బాలాజిది వ్యవసాయ కుటుంబం. 1972 మే 29న వైఎస్సార్ కడప జిల్లా రాజంపేట మండలం శేషన్నగారిపల్లి గ్రామంలో లక్ష్మీనరసమ్మ, సుబ్బయ్యనాయుడు దంపతులకు బాలాజి జన్మించారు. పాఠశాల విద్య రాజంపేటలో, డిగ్రీ తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో పూర్తి చేశారు. హైదరాబాద్‌లోని పడాల రామారెడ్డి న్యాయ కళాశాలలో న్యాయవిద్యను అభ్యసించారు. వీరి కుటుంబంలో ఆయనే మొదటి తరం న్యాయవాది. 1997లో అప్రెంటిస్ చేశారు. 1998 ఏప్రిల్ 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. న్యాయవాది గూడపాటి వెంకటేశ్వరరావు వద్ద ప్రాక్టీసు ప్రారంభించారు. జస్టిస్ బాలాజికి భార్య కల్యాణి, కుమారుడు సుచంద్రహాస్, కుమార్తె లక్ష్మీశ్వేత ఉన్నారు. రాజ్యాంగ సంబంధ అంశాలతోపాటు సివిల్, క్రిమినల్, సర్వీసు, కమర్షియల్ కేసుల విషయంలో ఆయనకు అపార అనుభవం ఉంది. ఎన్నో కీలక కేసుల్లో వాదనలు వినిపించారు. 2004 నుంచి 2006 వరకు అప్పటి ఏజీ కార్యాలయానికి ఎటాచ్ అయి ఏజీపీగా పనిచేశారు. 2018-19 మధ్య విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సెల్‌గా సేవలందించారు.వివిధ బ్యాంకులు, పలు ప్రతిష్ఠాత్మక సంస్థలకు స్టాండింగ్ కౌన్సెల్‌గా పనిచేసిన అనుభవం జస్టిస్ బాలాజికి ఉంది.

# నువ్వు ఇండియా వచ్చే వరకు విచారణ జరగదు

-మొదటిపేజీ తరువాయి

12వ తేదీన జరిగిన విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది కోర్టు. పారిపోయిన ఆర్థిక నేరస్తుల చట్టంలోని నిబంధనలను సవాల్ చేస్తూ.. విజయ్ మాల్యా తరపున అతని లాయర్లు పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేసిన కోర్టు.. భారతదేశానికి తిరిగి రావటానికి సిద్ధంగా ఉన్నారా లేదా అనేది స్పష్టం చేయాలని.. భారత కోర్టుల పరిధికి దూరంగా ఉంటూ.. చట్టపరమైన రిలీఫ్ పొందలేరని కామెంట్ చేసింది కోర్టు. కేసు విచారణ పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.లిక్కర్ కింగ్ విజయ్ మాల్యాకు బాంబే హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేశం దాటి వెళ్లిపోయి, భారత చట్టాలకు దొరకకుండా విదేశాల్లో తలదాచుకుంటూ.. ఇక్కడి కోర్టుల్లో ఊరట కోరడం కుదరదని ధర్మాసనం తేల్చిచెప్పింది. తనను పారిపోయిన ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ మాల్యా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన బెంచ్ మాల్యా వైఖరిని తీవ్రంగా తప్పుబట్టింది. మీరు రిలీఫ్ పొందాలంటే ముందుగా భారతదేశానికి తిరిగి రావాలి. మీరు రానంత కాలం.. మీ పిటిషన్‌ను మేము విచారించలేమంటూ స్పష్టం చేసింది. భారత న్యాయవ్యవస్థ పరిధిలోకి రాకుండా, విదేశాల్లో ఉంటూ ఇక్కడి చట్టబద్ధమైన నిబంధనలను సవాల్ చేయడం సాధ్యం కాదని కోర్టు తేల్చిచెప్పింది. ఈ విషయంలో మాల్యా తన నిర్ణయాన్ని స్పష్టం చేస్తూ ఒక అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. మాల్యా వాదనను తీవ్రంగా వ్యతిరేకించారు. మాల్యాను ఆర్థిక నేరగాడిగా ప్రకటించిన తర్వాతే ఆయన చట్టంలోని నిబంధనలను సవాల్ చేస్తున్నారని.. ఇది కేవలం విచారణ నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న మాల్యా అప్పగింత ప్రక్రియ దాదాపు చివరి దశకు చేరుకుందని.. ఈ సమయంలో ఇక్కడ ఉపశమనం కోసం ఆయన ప్రయత్నిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు తుషార్ మెహతా.

విజయ్ మాల్యా 2016 మార్చిలో భారీ బ్యాంక్ రుణాలను ఎగ్గొట్టి లండన్‌కు పారిపోయారు. 2019 జనవరిలో ప్రత్యేక కోర్టు ఆయనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. అప్పటి నుంచి ఆయన తన హోదాను,

అలాగే 2018 నాటి ఆర్థిక నేరగాళ్ల చట్టం రాజ్యాంగ బద్ధతను సవాల్ చేస్తూ పిటిషన్లు వేస్తూనే ఉన్నారు. అయితే బాంబే హైకోర్టు తాజా ఆదేశాల ప్రకారం.. ఫిబ్రవరి 18 లోపు మాల్యా తన తిరుగు ప్రయాణంపై స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. లేని పక్షంలో ఆయన ఉద్దేశపూర్వకంగానే చట్టం నుంచి తప్పించుకుంటున్నారని కోర్టు రికార్డ్ చేసే అవకాశం ఉంది. ఇది ఆయనకు మరిన్ని న్యాయపరమైన చిక్కులకు భవిష్యత్తులో దారితీయొచ్చని న్యాయ నిపుణులు అంటున్నారు.

# రాష్ట్రానికి పరిశ్రమలు రావడం.. వైకాపాకు ఇష్టం లేదు

-మొదటిపేజీ తరువాయి

కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకే 99పైసలకు భూములిచ్చాం. ఆరోపణలు చేసి బయటకు వెళ్లడం కాదు. ఆరోపణలు ఉపసంహరిం చుకో వాలి' అని లోకేశ్ ఘాటుగా స్పందించారు.

**ఉపాధి కల్పించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం**

'ఎన్నికల హామీ ప్రకారం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ విధానం. ఐదు కంపెనీలకు భూ కేటాయింపులు అడ్డుకునేందుకు వైకాపా కోర్టులో పిల్ వేయించింది. 2019-24 మధ్య రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచింది. వైకాపా ప్రభుత్వం అమరరాజా బ్యాటరీస్‌ను రాష్ట్రం నుంచి తరిమేసింది' అని మంత్రి వివరించారు.

## కార్మిక సమ్మెకు మిశ్రమ స్పందన

-మొదటిపేజీ తరువాయి

ఒడిశా, కేరళ, తమిళనాడు, గోవా, ఝార్ఖండ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లలో సమ్మెకు మిశ్రమ స్పందన లభించింది. కేరళలో సమ్మెవల్ల జన జీవనం స్తంభించింది. హిమాచల్ ప్రదేశ్‌లోని యాపిల్ రైతులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్‌లో 25వేల మంది రక్షణ సంస్థల పౌర ఉద్యోగులు గంట ఆలస్యంగా విధులకు హాజరయ్యారు.

**ఇప్పుడైనా మోదీ వింటారా..**

కార్మిక సంఘాల సమ్మెకు కాంగ్రెస్, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ నుంచి మద్దతు లభించింది. "నాలుగు కార్మిక చట్టాలు తమ హక్కులను బలహీనపరుస్తాయని కార్మికులు భయపడుతున్నారు. వాణిజ్య ఒప్పందం (అమెరికాతో) తమ జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రధాని మోదీ ఇప్పుడైనా వారి ఆవేదనను వింటారా.. అలాగే ఉంటారా.. నేను కార్మికులు, రైతుల పోరాటానికి మద్దతునిస్తున్నా" అని రాహుల్ గాంధీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## బొత్స వర్సెస్ మంత్రి పార్థసారది

-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. ఒకవేళ ఇందులో తప్పుంటే తన ప్రకటనను ఉపసంహరించుకుని, సభకు క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలందరికీ గత ప్రభుత్వం అమ్మ ఒడి పథకాన్ని ఇస్తామని ఎన్నికల హామీలో చెప్పి, అధికారంలోకి వచ్చాక కుటుంబంలో ఒక్కరికే ఇచ్చింది వాస్తవం కాదా? మాట తప్పం, మడమ తిప్పం అని ప్రకటించి, ఇలా చేయలేదా? గత ప్రభుత్వంలో అమ్మ ఒడి కింద 43 లక్షల మంది పిల్లలకు సాయం చేయగా, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని 67.27 లక్షల మందికి వర్తింపజేస్తోంది. ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలున్నా, వారందరికీ ఏటా రూ.15 వేల చొప్పున ఇస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు ఆరోపిస్తున్నట్లు రూ.7 వేలు ఇవ్వడం లేదు. అర్హుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లింకు కాకుండా పథకం వర్తించకపోతే.. మళ్లీ అప్పీల్ చేసుకునే అవకాశమిచ్చాం. అన్నదాతా సుఖీభవ కింద కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలిపి.. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నాం. నాడు వైకాపా ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రూ.7 వేలు మాత్రమే ఇచ్చింది. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి రూ.1,627 కోట్లు వైకాపా ప్రభుత్వం ఎగ్గొడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించింది. రైతుకు ధాన్యం డబ్బులను 24 గంటల్లోనే వారి ఖాతాలో జమ చేస్తున్నాం. రైతుకు సొమ్ములు ఎగ్గొట్టిన వైకాపా సభ్యులే సిగ్గు పడాలి' అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

## బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీఎన్‌పీ ప్రభంజనం.. ప్రధానిగా తారిక్ రెహమాన్!

బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. 13వ జాతీయ పార్లమెంట్ ఎన్నికల్లో తారిక్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) సంపూర్ణ మెజారిటీ సాధించింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 151 సీట్ల మార్క్‌ను దాటి, స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతోంది. బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం అధికారికంగా పూర్తి ఫలితాలు ప్రకటించాల్సి ఉన్నప్పటికీ, బీఎన్‌పీ అధికార పగ్గాలు చేపట్టడం ఖాయంగా కనిపిస్తోంది. 2024 జూలైలో జరిగిన భారీ ప్రజా ఉద్యమం ఫలితంగా అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నోబెల్ అవార్డు గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పాటైన మధ్యంతర ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహించింది. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఈ ఎన్నికల్లో పోటీ చేయలేదు. సుమారు 18 నెలల మధ్యంతర పాలన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ఎన్నికలు జరిగాయి. నిన్న (12న) జరిగిన పోలింగ్‌లో మొత్తం 300 స్థానాలకు గాను 299 చోట్ల ఎన్నికలు జరిగాయి. అనధికారిక ఫలితాల ప్రకారం బీఎన్‌పీ 158 నుంచి 197 సీట్లు గెలుచుకుంటుందని అంచనాలు వెలువడుతున్నాయి. పార్టీ చైర్మన్ తారిక్ రెహమాన్ ఢాకా-17, బోగ్రా-6 స్థానాల నుంచి ఘన విజయం సాధించారు. మరోవైపు, జమాతే ఇస్లామీ పార్టీ సుమారు 42 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా నిలిచే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో 60.7 శాతం పోలింగ్ నమోదైంది."ఈ రోజు కోసం బంగ్లాదేశ్ ప్రజలు చాలాకాలంగా ఎదురుచూస్తున్నారు. నేడు ప్రజలు తమ హక్కులను తిరిగి పొందారు" అని ఓటు వేసిన అనంతరం తారిక్ రెహమాన్ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికలతో పాటే జరిగిన 'జూలై చార్టర్' రాజ్యాంగ సంస్కరణల రిఫరెండానికి కూడా 72.9శాతం ప్రజలు మద్దతు పలికినట్లు తెలుస్తోంది. త్వరలోనే తారిక్ రెహమాన్ ప్రధానిగా బీఎన్‌పీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది.

## జాహ్నవి కుటుంబానికి పరిహారంగా రూ.262 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు సిటీ అటార్నీ ఎరికా ఇవాన్స్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. 'జాహ్నవి కందుల మృతి అత్యంత బాధాకరం. ఈ పరిహారంతో ఆమె కుటుంబానికి కాస్తయినా ఉపశమనం లభిస్తుందని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. ఈ కేసులో పరిహార ఒప్పందం కోసం ఇరుపక్షాలూ గత వారం కోర్టులో దరఖాస్తు దాఖలు చేసినట్లు స్థానిక న్యూస్ వెబ్‌సైట్ పేర్కొంది.

**100 అడుగులు ఎగిరిపడి..**

ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ శ్రీకాంత్, విజయలక్ష్మి దంపతులకు జాహ్నవి, మేఘన కుమార్తెలు. పెద్ద కుమార్తె జాహ్నవి(23) ఉన్నత విద్య కోసం 2021లో అమెరికా వెళ్లారు. సియాటెల్‌లోని నార్త్‌ఈస్ట్రన్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీలో చేరారు. 2023 జనవరి 23న రాత్రి ఆమె రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన జాహ్నవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదానికి కారణమైన పోలీసు అధికారి కెవిన్ డవే 'ఆమె ఓ సాధారణ వ్యక్తి.. ఈ మరణానికి విలువ లేదు' అంటూ అపహాస్యం చేసిన వ్యాఖ్యలు బాడీ కెమెరాలో రికార్డయ్యాయి. దీనిపై అప్పట్లో ఇరు దేశాల్లోనూ తీవ్ర విమర్శలు రావడంతో ఆయనను విధుల నుంచి తొలగించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో వేగ పరిమితి గంటకు 40 కి.మీ. కాగా కెవిన్ 119 కి.మీ. వేగంతో వాహనం నడిపాడని దర్యాప్తులో తేలింది. జాహ్నవిని కారు ఢీకొట్టినప్పుడు ఆమె 100 అడుగుల దూరం ఎగిరిపడినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి.


# తగ్గేదే లే అంటున్న అంబటి

**అంబటికి మళ్లీ రిమాండ్.. సెంట్రల్ జైలుకు తరలింపు**




**గుంటూరు, ఫిబ్రవరి 12:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కు కోర్టు మరోసారి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ మేరకు గుంటూరు స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. సంక్రాంతి పండగ వేళ సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో బలవంతంగా టికెట్లు కొనుగోలు చేసేలా వ్యవహరించిన కేసులో అంబటి రాంబాబు కు న్యాయమూర్తి ఈ రిమాండ్ విధించారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు అంబటి రాంబాబును భారీ బందోబస్తు నడుమ తరలించారు. సంక్రాంతి పండగ వేళ సత్తెనపల్లిలో లక్కీ డ్రా పేరుతో టికెట్లు విక్రయించారు. వీటిని ప్రజలకు వైసీపీ నేత అంబటి రాంబాబు బలవంతంగా విక్రయించేలా చర్యలు చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆయన పై జనసేన పార్టీకి చెందిన నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో అంబటి పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల సీఎం చంద్రబాబు పై అంబటి రాంబాబు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. దాంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అంబటిపై పోలీసులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ మేరకు అంబటి పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. తాజాగా లక్కీ డ్రా కేసులో ఈ రోజు గుంటూరు కోర్టులో అంబటిని సత్తెనపల్లి పోలీసులు హాజరుపరిచారు. ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ స్పెషల్ ప్రిన్సిపల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దాంతో గుంటూరు నుంచి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు ఆయన్ని తరలించారు.

# ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తాం లోకేష్.



**అమరావతి, ఫిబ్రవరి 12:** రాష్టం లో ట్రిపుల్ ఐటీల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతోంది. ఓవైపు రెగ్యులర్ వీసీ లేక ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. మరో వైపు ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సదుపాయాలు లేక విద్యార్థులు బయటికి వెళ్లాల్సి వస్తోంది. ఈ ఇబ్బందుల పై గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. రాష్టం లోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సదుపాయాలకు అవసర మైన నిధుల కోసం ఆర్థికశాఖ మంత్రితో మాట్లాడామని మంత్రి లోకేష్ తెలిపారు. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వం కొత్తగా సాస్కీ స్కీమ్ తీసుకొచ్చిందని, డీపీఆర్ లు తయారు చేసి ఆ స్కీమ్ ద్వారా కొంత నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. రాష్టంలో ఉన్న నాలుగు ట్రిపుల్ ఐటీల్లో నూజివీడు క్యాంపస్ లో శాశ్వత సదుపాయాల కల్పనకు రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో రూ.40 కోట్లు, ఒంగోలు క్యాంపస్ కు రెండు విడతలకు కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ కు రూ.300 కోట్లు అవసరమని లోకేష్ తెలిపారు. అలాగే పుట్టపర్తిలో కొత్తగా ట్రిపుల్ ఐటీ ఏర్పాటుకు గల అవకాశాల పై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... దీని పై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే పిల్లలు అక్కడే పూర్తిచేయాలన్నది తమ ఆలోచన అని లోకేష్ తెలిపారు. తాత్కాలిక అకాడమీ కోసం వేర్వేరు జిల్లాలకు పంపాల్సి వస్తోందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి శాశ్వత సౌకర్యాలను కల్పించి, ఏ క్యాంపస్ లో పిల్లలు చేరారో అదే క్యాంపస్ లో కోర్సు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ 8 ఐ విమానాలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్





**న్యూ దిల్లీ:** ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలక మైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన డీల్ ఇది. ఈ డీల్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వం లోని డిఫెన్స్ కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత నావికా దళం కోసం 6 పీ 8 ఐ విమానాలను కొనుగోలు చేసే డీల్‌ను కూడా ఆమోదించినట్టు తెలిపాయి. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు డీల్‌తో భారత వాయుసేన పోరాట సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈనెల ద్వితీయార్థంలో భారత్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగానే డిఫెన్స్ డీల్ పై సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. డీల్ ప్రకారం 18 రఫేల్ జట్లను 'ఫ్లై- అవే కండిషన్'లో నేరుగా తీసుకువస్తారు. తక్కిన 96 విమానాలు ఇండియాలో అసెంబుల్ చేస్తారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబెల్ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, భారత్‌లోని ప్రైవేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటారు. భారత వాయుసేన వద్ద ప్రస్తుతం 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.

## రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మోషన్



**న్యూ దిల్లీ:** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై సభా హక్కుల తీర్మానానికి కేంద్రం విముఖత వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ బీజేపీ ఏంపీ నిషికాంత్ దూబే గురువారం లోక్‌సభలో సబ్ స్టాంటివ్ మోషన్ దాఖలు చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే కాకుండా, జీవితాంతం ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ ప్రవేశపెట్టిన ఆ తీర్మానం పై కేంద్రం విముఖంగా ఉన్నట్టు సమాచారం. అయితే రాహుల్ గాంధీ బుధవారం చేసిన ప్రసంగం నుంచి కొన్ని వ్యాఖ్యలు తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. జార్జ్ సోరోస్ వంటి శక్తుల సహాయంతో రాహుల్ గాంధీ దేశాన్ని ఎలా తప్పుదారి పట్టిస్తున్నారో వివరిస్తూ నేను ఈరోజు లోక్‌సభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాను. ఈ విషయాన్ని చర్చించాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఆయన జీవితాంతం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నా అంటూ దూబే అన్నారు. అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ గురించి రాహుల్ గాంధీ బుధవారం లోక్‌సభలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారత ప్రయోజనాలను పూర్తిగా అమెరికాకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. ఈ ట్రేడ్ డీల్‌ను రాహుల్ గాంధీ పూర్తి లొంగుబాటు గా అభివర్ణించారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారని, రైతుల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రసంగం పై బీజేపీ ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ద

## ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేయాలి కొణతాల

**చంద్రబాబు కుటుంబసభ్యుల ప్రతిభ పై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే**







**అమరావతి, ఫిబ్రవరి 12:** రాష్ట్ర శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపే సందర్భంగా జనసేన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇస్తే ఆంధ్రులకు, తెలుగు జాతికి గౌరవం చేకూరినట్టు అవుతుందని అన్నారు. దీని పై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని అసెంబ్లీని ఎమ్మెల్యే కోరారు. చంద్రబాబు కుటుంబసభ్యుల ప్రతిభ పై ప్రశంసలు.... చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల ప్రతిభను కొణతాల ప్రత్యేకంగా ప్రస్తావించారు. మంత్రి నారా లోకేశ్ కుమారుడు నారా దేవాన్ష్ చెస్ రంగంలో అద్భుత సాధన చేశారని, దానిలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్ గా రికార్డు సృష్టించారని తెలిపారు. 9 చెస్ బోర్డుల పై 32 పాన్ లను 5 నిమిషాల్లో దేవాన్ష్ సాల్వ్ చేసి రికార్డు నెలకొల్పారని ఎమ్మెల్యే అన్నారు. నారా భువనేశ్వరికి 2025 లో అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు ను ఇండియన్ డెయిరీ అసోసియేషన్ ఇచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ మనవరాలు, లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కి గోల్డెన్ పీకాక్ ఎక్సలెన్స్ అవార్డు, మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ ఇండియా, యూకే కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డులు లభించాయన్నారు. ఈ అవార్డులు నారా కుటుంబ సభ్యుల ప్రతిభకు అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన తరఫున ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబుకు శ్రీవారి ప్రసాదాన్ని అందజేసిన బండ్ల గణేష్

**అమరావతి, ఫిబ్రవరి 12:** టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ని కలుసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సీఎం ఛాంబర్ కు వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. చంద్రబాబు జైలు నుంచి విడుదల అయి, మరోసారి సీఎం అయితే తిరుపతికి పాదయాత్ర చేస్తానని మొక్కుకుని, తాజాగా దాన్ని పూర్తి చేసుకున్న బండ్ల గణేష్. గురువారం ఆ విశేషాలను ముఖ్యమంత్రి కార్యాలయంలో చంద్రబాబు తో పంచుకున్నారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబు పై 2023 లో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన సమయంలో సీఎం చంద్రబాబు జైలు నుంచి విడుదలై ముఖ్యమంత్రి అయితే తిరుమలకు పాదయాత్రగా వస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. అనంతరం 2024 లో జరిగిన ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాలుగోసారి సీఎంగా అధికారం చేపట్టారు. ఈ సందర్భంలో బండ్ల గణేశ్ మొక్కు తీర్చుకున్నారు. సంకల్ప యాత్ర పేరుతో తెలంగాణ లోని షాద్‌నగర్ లోని తన ఇంటి నుంచి జనవరి 19 న పాదయాత్ర మొదలుపెట్టిన బండ్ల గణేష్ ఈ నెల 10 వ తేదీన తిరుమలకు చేరుకున్నారు. ఈ లెక్కన 23 రోజుల పాటు 535 కి.మీ మేర బండ్ల గణేష్ పాదయాత్ర సాగింది. రెండ్రోజుల క్రితం తిరుమల వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న బండ్ల గణేష్ తన మొక్కును చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో అమరావతికి వచ్చి సీఎం చంద్రబాబును కలిశారు. తిరుమల నుండి తీసుకువచ్చిన శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. బండ్ల గణేష్ ను సీఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించి ఆలింగనం చేసుకున్నారు. పాదయాత్ర సాగిన తీరును సీఎంతో బండ్ల గణేష్ పంచుకున్నారు. తన పాదయాత్రలో దారి పొడవునా పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి తనతో నడిచారని, వారి ప్రోత్సాహంతో తాను మరింత ఉత్సాహంగా నడుస్తూ తిరుమలకు చేరుకున్నానని బండ్ల గణేష్ పేర్కొన్నారు.






# రష్యాలో వాట్సాప్ పై నిషేధం




**ఇంటర్నెట్ డెస్క్:** ప్రముఖ మేసేజింగ్ ప్లాట్ ఫామ్ వాట్సాప్ ను ప్రజలకు అందుబాటులో లేకుండా రష్యా తాజాగా బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ ప్రతినిధి పెస్కోవ్ ధ్రువీకరించారు. తమ దేశ చట్టాలకు వాట్సాప్ కట్టుబడి ఉండేందుకు విముఖత చూపడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ విషయం పై వాట్సాప్ కూడా స్పందించింది. తమ యాప్ ప్రజలకు అందుబాటులో లేకుండా చేసేందుకు రష్యా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొంది. మా యాప్ ను పూర్తిగా బ్లాక్ చేసేందుకు రష్యా ప్రయత్నించింది. ప్రభుత్వ నిఘా ఉన్న యాప్ వైపు ప్రజలు మళ్లేలా చేస్తోంది. 100 మిలియన్‌ల మంది యూజర్లను భద్రత మైన మేసేజింగ్ వ్యవస్థకు దూరం చేయడం తిరోగమన చర్య. ఇది రష్యా ప్రజల భద్రత మరింత తగ్గిస్తుంది. అయితే, యూజర్ల కనెక్టివిటీ కొనసాగేలా మేము ప్రయత్నిస్తున్నాము అని ఎక్స్ వేదికగా వాట్సాప్ పేర్కొంది. మరో మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావేల్ డురోవ్ కూడా రష్యా పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ యాప్ ను కూడా రష్యా అడ్డుకుంటోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. వాట్సాప్ స్థానంలో మ్యాక్స్ అనే యాప్ ను రష్యా ముందుకు తెస్తున్నట్టు సమాచారం. రష్యాలో ఇక పై విక్రయించే స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్స్ అన్నింటిల్లో మ్యాక్స్ ను ముందస్తుగా ఇన్‌స్టాల్ చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్టు తెలుస్తోంది. జాతీయ చట్టాలను ఉల్లంఘించిన వాట్సాప్‌కు అడ్డుకట్ట వేసేందుకు రష్యా టెలికం నియంత్రణ సంస్థ చర్యలు ప్రారంభించినట్టు కూడా తెలుస్తోంది.

# రాజ్ కెసిరెడ్డి రెగ్యులర్ బెయిల్ పిటిషన్ నిరాకరించిన సుప్రీంకోర్టు




**ఇంటర్నెట్ డెస్క్:** ఏపీ మద్యం స్కాం కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత వైసీపీ హయాంలో మద్యం కంపెనీల నుంచి ముడుపులు తీసుకోవడం ద్వారా దాదాపు 4 వేల కోట్ల మేర కుంభకోణానికి పాల్పడ్డారంటూ వచ్చిన ఆరోపణల పై ప్రభుత్వం సిట్ ద్వారా దర్యాప్తు చేయిస్తోంది. ఈ క్రమంలో ఈ స్కాంకు సూత్రధారులంటూ చాలా పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే ఇవాళ సుప్రీం కోర్టు ఈ వ్యవహారం పై క్లారిటీ ఇచ్చేసింది. మద్యం స్కాంలో సీఐడీ సిట్ ఏ1 నిందితుడుగా చేర్చిన రాజ్ కెసిరెడ్డి తాజాగా తనకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వాలంటూ సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసులో మొత్తం వ్యవహారానికి ఆర్కిటెక్ట్ (సూత్రధారి) రాజ్ కెసిరెడ్డే అని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీంతో రాజ్ కెసిరెడ్డి వేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ నేపథ్యంలో తమ పిటిషన్ వెనక్కి తీసుకునేందుకు రాజ్ కెసిరెడ్డి తరఫు న్యాయవాది అనుమతి కోరగా ధర్మాసనం అంగీకరించింది. గతేడాది మద్యం స్కాం కేసులో అరెస్టు అయిన రాజ్ కెసిరెడ్డి 9 నెలలుగా జైల్లోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యంతర బెయిల్ లభించినా రెగ్యులర్ బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. అయితే ఈ కేసులో ఇప్పటికే 750 కోట్లు మళ్లించిన షెల్ కంపెనీలతో రాజ్ కెసిరెడ్డికి సంబంధాలు ఉన్నట్లు సుప్రీంకోర్టు నిర్ధారించింది. దీంతో ఆయనకు రెగ్యులర్ బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పేసింది. ఈ మేరకు ఇవాళ ఆయన లాయర్ పిటిషన్ ఉపసంహరణకు అనుమతి కోరగా సుప్రీం కోర్టు అంగీకరించింది.

# మిషన్ పునర్ వనం గురించి ప్రజలకు తెలియజేయాలి కలెక్టరు

**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:**



రోడ్డు విస్తరణలో తొలగిస్తున్న వందల సంవత్సరాల వయస్సు కలిగిన చెట్లకు పునర్ జీవం కలిగించే మిషన్ పునర్వ వనం కార్యక్రమాలను భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో భాగంగా హరిపాలెం గ్రామంలో 100 సంవత్సరాల పై బడి ఉన్న రావి చెట్టును యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ సహకారంతో తొలగించి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఒక ప్రదేశాన్ని కేటాయించి పునర్వ వనం కల్పించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాలనే ఆలోచన వచ్చినప్పుడు చెట్లకు జీవం పోయాలనే ఆలోచనతో రూపొందించిన మిషన్ పునర్వ వనం మంచి ఆలోచన అని, ఈ కార్యక్రమం గూర్చి ప్రజలలో అవగాహన కలిగించి గ్రీనరీ పెంచాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# చిన్నజీయర్ స్వామీజీకి చింతమనేని పాదపూజ





**దెందులూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** రైతు సంక్షేమం కోసం తపిస్తూ, సహజ సిద్ధ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, భూసారాన్ని రక్షించాలంటూ మన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీ వారు చేపట్టిన సుఫల రైతు పాదయాత్ర ఎంతో అభినందనీయమని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం లోని వంగూరు, కవ్వగుంట, గార్లమడుగు, లక్ష్మీపురం గ్రామాల్లో త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన సుఫల రైతు పాదయాత్ర కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని చిన్న జీయర్ స్వామిజి కి పాద పద్మములకు పుష్పాలను సమర్పించి నమస్కరించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ తో చిన్న జీయర్ స్వామీజీ ఎంతో ఆప్యాయంగా, అభిమానంగా కాసేపు ముచ్చటించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ ఆధ్యాత్మిక సందేశాలతో పాటు, రైతు సంక్షేమం కోసం తపిస్తూ, భూసారం పరి రక్షణ కోసం, ప్రకృతి సేద్యం కోసం, రసాయనాలను వాడకుండా సేంద్రియ ఎరువులు వాడే విధంగా ప్రోత్సహిస్తూ, గో సంరక్షణ కోసం ఇలా అనేక అంశాలను ప్రభావితం చేసేలా చిన్న జీయర్ స్వామీజీ చేపట్టిన సుఫల రైతు పాదయాత్ర కార్యక్రమం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు, చిన్న జీయర్ స్వామీజీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# తొలి రహదారి రన్ వే ను ప్రారంభించనున్న ప్రధాని మోదీ



**ఇంటర్నెట్ డెస్క్:** భారత్ కు చైనా సరిహద్దుల్లో పొంచి ఉన్న శత్రువుల ముప్పు నేపథ్యంలో వాస్తవాధీన రేఖ వెంట ప్రతీ నిర్ణయమూ కీలకంగా మారుతోంది. ఇందులో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో చైనా నుంచి ఎదురయ్యే ముప్పును ఎదుర్కొనేందుకు వైమానిక దళం కీలక అడుగు వేస్తోంది. ఈశాన్య భారతం పరిధిలో ఇలాంటి ప్రయత్నం ఇదే తొలిసారి. దీన్ని ఎల్లుండి ప్రధాని మోదీ అధికారికంగా ప్రారంభించ బోతున్నారు. ఈశాన్య భారతదేశంలో తొలి రహదారి రన్ వే ను ప్రధాని మోదీ ఎల్లుండి ప్రారంభిస్తారు. అసోంలోని డిబ్రూగఢ్ జిల్లాలో నిర్మించిన అత్యవసర



ల్యాండింగ్ సౌకర్యం (ఈఎల్ఎఫ్)పై ప్రధాని ల్యాండ్ కానున్నారు. డిబ్రూగఢ్-మోరాన్ జాతీయ రహదారి లోని ఈ 4.2 కిలో మీటర్ల భాగం చైనాతో ఉన్న వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసి)కు సమీపంలో ఉండటం వలన వ్యూహాత్మకంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ప్రారంభోత్సవంలో రాఫెల్‌లు, సుఖోయ్‌లతో సహా సుమారు 16 భారత వైమానిక దళ విమానాలు భారీ వాయు విన్యాసాల్లో పాల్గొంటాయి. అనేక యుద్ధ విమానాలు ఈ రహదారి రన్ వే పై దిగేందుకు సిద్ధంగా ఉన్నాయి. ప్రారంభానికి కొద్ది రోజుల ముందు, రాఫెల్ యుద్ధ విమానాలు, సీ-17 గ్లోబ్‌మాస్టర్ రవాణా విమానాలు ఈ స్ట్రిప్ పై విజయవంతంగా ల్యాండింగ్ పరీక్షలు నిర్వహించాయి. ఈ సౌకర్యం జాతీయ భద్రత, విపత్తు సన్నద్ధతను గణనీయంగా పెంచబోతోంది. వైమానిక స్థావరాలు నిరుపయోగంగా మారినప్పుడు ప్రత్యామ్నాయ రన్‌వేలుగా ఇవి కీలకం. తద్వారా కీలక మైన కార్యకలాపాలు కొనసాగుతాయి. భారత్ లో ఇప్పటికే నిర్మించిన ఇలాంటి ఎమర్జెన్సీ రన్ వేలు పశ్చిమ, ఉత్తర, మధ్య ప్రాంతాలలో ఉన్నాయి. అయితే ఈశాన్యం లోని అసోంలో దీన్ని అందుబాటు లోకి తెస్తున్నారు. ఎయిర్ ఫోర్స్, రవాణాశాఖ దేశవ్యాప్తంగా ఇలాంటి 28-29 ఎమర్జెన్సీ రన్ వేలను నిర్మాణం కోసం గుర్తించగా, ఇందులో 15 సౌకర్యాలు ప్రస్తుతం సిద్ధంగా ఉన్నాయి. తాజ్ ఎక్స్‌ప్రెస్‌వే, గంగా ఎక్స్‌ప్రెస్‌వే, రాజస్థాన్ లోని ఎన్హెచ్ -925 ఏ వంటి కొన్ని హైవే రన్ వేలు ఇప్పటికే కార్యాచరణలో ఉన్నాయి. తూర్పు లడఖ్‌లో ఉద్రిక్తతల తర్వాత భారత్ కొన్నేళ్లుగా ఈశాన్యంలో సరిహద్దు మౌలిక సదుపాయాలను విస్తరిస్తోంది.

# ఇక నుంచి సులభతరంగా పాస్ పోర్ట్





**ఇంటర్నెట్ డెస్క్:** భారత ప్రభుత్వం పాస్ పోర్ట్ నిబంధనల్లో పెద్ద మార్పులు తీసుకొచ్చింది. ఈ కొత్త రూల్స్ ఫిబ్రవరి 15, 2026 నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం పాస్‌పోర్ట్ కోసం అప్లై చేయడం చాలా మందికి కాస్త కష్టంగా, టైమ్ తీసుకునే ప్రక్రియగా అనిపిస్తుంది. ఆ ఇబ్బందులు తగ్గించాలనే ఉద్దేశం తోనే ఈ మార్పులు తీసుకొచ్చారు. ఇక పై ప్రక్రియ వేగంగా, సులభంగా పూర్తయ్యేలా ప్రభుత్వం ప్లాన్ చేసింది. ముందుగా పత్రాల విషయానికి వస్తే ఇక అంతా కాగితాల బండి మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ఆధార్ వంటి ప్రభుత్వ గుర్తింపు పత్రాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఎక్కువ ప్రక్రియ ఆన్‌లైన్ లోనే పూర్తి చేయవచ్చు. డాక్యుమెంట్ల జాబితాను కూడా తగ్గించారు. అయితే ఒక విషయం మాత్రం గుర్తుంచు కోవాలి పత్రాలు తప్పుగా లేదా పూర్తిగా అప్‌లోడ్ చేయకపోతే దరఖాస్తు నేరుగా తిరస్కరించబడుతుంది. కాబట్టి అప్లై చేసే సమయంలో జాగ్రత్తగా చెక్ చేసుకోవడం చాలా ముఖ్యం. పోలీస్ వెరిఫికేషన్ విషయంలో కూడా మంచి మార్పులు చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియకు వారాల తరబడి టైమ్ పట్టేది. ఇప్పుడు డిజిటల్ సిస్టమ్ ద్వారా అధికారుల మధ్య డేటా షేరింగ్ వేగంగా జరుగుతుంది. దీంతో వెరిఫికేషన్ రోజుల్లోనే పూర్తయ్యే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ముందుగా పాస్‌పోర్ట్ జారీ చేసి, తరువాత వెరిఫికేషన్ పూర్తి చేసే విధానాన్ని కూడా అనుమతించవచ్చు. అయినా భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని అధికారులు చెబుతున్నారు. ఇంకో ముఖ్య మైన విషయం కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన పాస్‌పోర్ట్ పోర్టల్ ఫారం నింపడం నుంచి డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయడం, అపాయింట్ మెంట్ బుక్ చేసుకోవడం, అప్లికేషన్ స్టేటస్ తెలుసుకోవడం వరకు అన్నీ ఆన్‌లైన్‌లోనే చేయవచ్చు. రియల్ టైమ్ మెసేజ్ అలర్ట్‌లు కూడా వస్తాయి. మధ్యవర్తుల అవసరం లేకుండా, ఇంటి దగ్గర నుంచే ఎక్కువ భాగం పూర్తిచేయవచ్చు. పిల్లల పాస్‌పోర్ట్ విషయంలో కూడా కొంత సౌలభ్యం కల్పించారు. డిజిటల్ బర్త్ సర్టిఫికేట్, స్కూల్ ఐడీ, తల్లిదండ్రుల సింపుల్ కన్సెంట్ పత్రాలను సులభంగా అంగీకరిస్తారు. దీంతో మైనర్ల దరఖాస్తుల్లో జాప్యం తగ్గే అవకాశం ఉంది. అలాగే చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని పాస్‌పోర్ట్ కేంద్రాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. మొత్తానికి ఈ కొత్త మార్పుల లక్ష్యం ఒకటే పాస్‌పోర్ట్ సేవలను వేగంగా, సురక్షితంగా, సులభంగా అందించడం. ఫిబ్రవరి 15 తర్వాత అప్లై చేసే వారు కొత్త నిబంధనల ప్రకారం పత్రాలు సిద్ధం చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాసెస్ పూర్తవుతుంది.

# ఇండోనేషియాలో జరుగు అంతర్జాతీయ బాల్ బ్యాట్మెంటన్ కు శివాజీ ఎంపిక

**అభినందించిన : బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కృష్ణం నాయుడు**

**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** పరవాడ మండలం, నాయుడుపాలెం పంచాయతీ చెందిన గండి శివాజీ ఇండోనేషియాలో జరగబోయే ఇండోనేషియాలో జరుగు బాల్ బ్యాట్మెంట్ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ టోర్నమెంట్, ఈవెంట్ ప్రపంచ స్థాయి ఆటగాళ్లు పాల్గొనే అత్యంత కఠినమైన పోటీలకు ఎంపికైన గండి శివాజీ కి ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు అభినందనలు తెలియజేశారు.



# శాసనసభలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం మాట్లాడిన కొణతాల.



- బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 ముఖ్యమంత్రి.
- ఇండియా లోనే వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ 10.4% ముందంజ.
- పారిశ్రామిక అభివృద్ధి కేంద్రంగా అనకాపల్లి జిల్లా.
- స్టీల్ ప్లాంట్ ఆదుకున్నది కూటమి ప్రభుత్వం.
- విద్యా, వైద్య లో నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్.
- విశాఖపట్నం మహిళలు శాంతి భద్రతలతో పనిచేయగలగే ప్రాంతం.
- గ్రీన్ బెల్ట్ కారణంగా ఇన్వెస్టర్లు విశాఖపట్నం వైపే.
- విశాఖపట్నంలో సబర్బన్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి.

**అమరావతి, ఫిబ్రవరి 12:** ఒక విధ్వంసకర పరిపాలనా రాష్ట్రాన్నించి, రాష్ట్రం పునర్నిర్మాణం వైపు దేశంలోనే అత్యంత ప్రతిభావంత మైనటువంటి రాష్ట్రంగా రూపొందించడంలో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ రాష్ట్రం ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి చూస్తే ఇదొక స్వర్ణావకాశంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో పరుగులు పెడుతొందన్నారు. రాష్ట్రంలో పరిపాలన అనుభవం ఉండి, దేశం లోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకులుగా ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక సంక్షోభం నుంచి పునర్నిర్మాణం చేస్తూ దేశం లోనే 8 వ ముఖ్య రాష్ట్రంగా జీఎస్డిపి నమోదు చేసుకున్నటువంటి రాష్ట్రం మనది అన్నారు. అంతే కాకుండా ఈ దేశం లోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏవైతే పెట్టుబళ్ళు వస్తున్నాయో పెట్టుబళ్ళు అన్ని ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ పెట్టుబళ్ళు ఈ 18 మాసాల్లో మన రాష్ట్రం రావటం అన్నది చాలా గొప్ప విషయం అన్నారు. 25% పెట్టుబళ్ళు బ్యాంక్ ఆఫ్ బరోడా ఫోబ్స్ నివేదిక ప్రకారంగా ఈ రాష్ట్రానికి అత్యధిక పెట్టుబళ్ళు రావడమే కాకుండా రాష్ట్ర పురోభివృద్ధి వైపు వెళ్తూ గ్రోత్ రేట్ కూడా 10.75% 75 శాతం నుంచి దేశం గ్రోత్ రేట్ కంటే ఎక్కువ శాతం మనం నమోదు చేసుకున్నటువంటి అవకాశాన్ని తక్కువ టైంలో తీసుకువచ్చినది మన ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయ రంగం గాని, పారిశ్రామిక రంగం గాని, సేవా రంగాలు గాని అన్ని రంగాల్లో కూడా సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తూ, అన్ని రంగాల్లో కూడా ముందంజ వెళ్తున్నటువంటి పరిస్థితుల్లో, మన దేశ అభివృద్ధి వ్యవసాయ రంగంలో 3.1% ఉంటే మన రాష్ట్రంలో 10.14% 4% అభివృద్ధి నమోదు చేసుకున్నటువంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. పరిశ్రమకు వస్తే దేశ వ్యాప్తంగా 7% అభివృద్ధి ఉంటే, మన రాష్ట్రంలో 9.15% అభివృద్ధి సాధించుకున్నాం, అధ్యక్ష సర్వీస్ సెక్టార్లు అయితే 9.3% దేశ వ్యాప్తంగా ఉంటే, మన రాష్ట్రం 10.67% అభివృద్ధి సాధించుకున్నాం అన్నారు. ఈ మధ్యకాలంలో విశాఖపట్నానికి ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందినటువంటిగ డేటా సెంటర్ కూడా అక్కడ వచ్చి సుమారు వారు వచ్చే ఐదేళ్లలో లక్ష 30 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ పెట్టాలని దాని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, ఒక టిసిఎస్ లాంటి పెద్ద ప్రపంచ వ్యాప్తంగా నైపుణ్యం కలిగినటువంటి సంస్థ ఈసరికే అక్కడ పనులు ప్రారంభించారన్నారు. అదే విధంగా కాగ్నిజెంట్, మొన్ననే మన ముఖ్యమంత్రి, లోకేష్ కలిపి సుమారు ఒకే రోజు 15 ఐటీ కంపెనీలు విశాఖ ఐటీ సెజ్ లో ప్రారంభించేటువంటి కార్యక్రమం జరిగింది అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం, విశాఖ ఉక్కు ఆంధ్రుల ఒక్కని పోరాటం చేసి 32 మంది ప్రయాణ త్యాగాలతో సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరిగేటువంటి దిశలో వెళు_న్నప్పుడు గత ప్రభుత్వం దాన్ని అడ్డు కోలేకపోయింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక అది అడ్డు కోవడమే కాకుండా ప్రైవేటీకరణ ఆపించి మళ్ళీ అది లాభాల బాటలోకి వెళ్ళే విధంగా కూటమి ప్రభుత్వం చేసింది అన్నారు.

గత చాలా కాలంగా మనం పోరాటం చేస్తున్నటువంటి విశాఖపట్నానికి ఒక రైల్వే జోన్ ఏర్పాటు చేయాలనేసి కార్యక్రమం నరేంద్ర మోదీ ఆశీసులతో ఆర్డర్స్ రావడం, ఏప్రిల్ ఒకటవ తారీకు నుంచి రైల్వే జోన్ పనులు ప్రారంభించడానికి కావలసినటువంటి ఏర్పాట్లు అన్నీ కూడా జరుగుతున్నాయన్నారు. అత్యంత తక్కువ ఖర్చుతో రూ.5,000 కోట్లతో 30 లక్షల ఎకరాలు సాగు లోకి తీసుకొచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రూ.12 వేల కోట్లతో 4 వేల కిలో మీటర్ల రోడ్లు నిర్మించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఐఎఫ్ఆర్ నిర్వహణలో మిగిలిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయండి.

## సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




**విశాఖపట్టణం, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** ఐఎఫ్ఆర్ -2026 నిర్వహణలో భాగంగా మిగిలిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. అందరూ సమన్వయంతో వ్యవహరించాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూలో భాగంగా 17 నుంచి 20 వ తేదీ వరకు జరగనున్న మిలాన్, ఐయాన్స్ కానక్లేవ్, సిటీ పరేడ్ తదితర కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పై పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం సమీక్ష నిర్వహించిన ఆయన పలు అంశాల పై చర్చించారు. ఇప్పటి వరకు ఆయా విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి ఆరా తీశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని, సమన్వయ లోపం రాకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. భారత రాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ఇతర ప్రముఖుల పర్యటనలకు సంబంధించిన ఏర్పాట్లు, గ్రీన్ రూమ్లు, ఇతర ప్రోటోకాల్ వ్యవహారాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఐఎఫ్ఆర్, మిలాన్, సిటీ పరేడ్ నిర్వహణ కార్యకలాపాలు, భద్రతా దృష్ట్యా ఫిషింగ్ బోట్ జెట్టీలోని బోట్లను తాత్కాలికంగా వేరే ప్రాంతానికి తరలించాలని మత్స్యశాఖ జేడీని కలెక్టర్ ఆదేశించారు. కోస్ట్ గార్డు, మెరైన పోలీసు తీర భద్రత, ఇతర వ్యవహారాలను పర్యవేక్షించాలన్నారు. మిలాన్ విలేజ్ లో స్టాళ్ల ఏర్పాటు, సిటీ పరేడ్ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన వంటి అంశాల్లో టూరిజం శాఖ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 18వ తేదీన జరిగే ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని నిర్దేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి సూచించారు. పటిష్టమైన బారికేడింగ్ వేయాలని ఆర్అండబి ఎస్ఈని, సరిపడా బస్సులు నడపాలని, జన తాకిడిని బట్టి హోల్డింగ్ పాయింట్లను పెట్టుకోవాలని, పోలీసులతో సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వుడా పార్కు, సెంట్రల్ పార్కు, గురజాడ కళాక్షేత్రం, తెన్నేటి పార్కు, సమతా హాస్టల్ ప్రాంగణాల్లోని హోల్డింగ్ పాయింట్ల వద్ద ఎల్.ఈ.డి. స్క్రీన్లను పెట్టాలని వీఎంఆర్డీఏ అధికారులకు చెప్పారు. అన్ని చోట్లా విరివిగా సీసీ టీవీ కెమెరాలు, బీచ్ వైపు వేసే ఎనక్లోజర్లలో ప్రజలు వీక్షించేందుకు అనువుగా ఎల్ఈడీలు పెట్టాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. సరిపడా మెడికల్ క్యాంపులు, అంబులెన్సులను ఏర్పాటు చేయాలని, కంటింజెంట్ ఆసుపత్రులను గుర్తించి తదుపరి చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు చెప్పారు. ఐఎన్ఎస్ డేగా నుంచి మారుతీ జంక్షన్ వరకు జరుగుతున్న వంతెన, రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట్ల అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని, హెచ్పీసీఎల్ పరిధిలో కూడా అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు సరిపడా టాయిలెట్లను సమకూర్చాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు వద్ద రిసెప్షన్ డెస్కు ఏర్పాటు చేయాలని, విశ్వప్రియ ఫంక్షన్ హాలు వద్ద జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, నేవీ కమాండర్ వైకే కిశోర్, ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్, ఏడీసీపీలు, ఎస్.డి.సి.లు, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలను అందించాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** జిల్లాలో పరిశ్రమలు, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు అవసర మైన ప్రోత్సహకాలు, అనుమతులు త్వరితగతిన మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాల పై తీసుకున్న చర్యలు, పారిశ్రామిక అనుమతులు, ఏర్పాటుచేసిన యూనిట్లకు అందించవలసిన ప్రోత్సాహకాలు తదితర అంశాల పై సమీక్ష నిర్వహించారు. కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ పారిశ్రామిక అనుమతులు కొరకు సింగిల్ డెస్క్ పాలసీ లో వివిధ శాఖల వద్ద పెండింగులో గల ధరఖాస్తుల పై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు వచ్చిన ధరఖాస్తులు పరిశీలించి అర్హత, ఆశక్తి గల వారికి వెంటనే అనుమతులు, మౌళిక సదుపాయాలు కల్పించాలని, రుణసదుపాయం పొందేందుకు సహకారం అందించాలని తెలిపారు. అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల నిర్మాణపనులు త్వరగా పూర్తిచేసి, ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరై ప్రారంభించిన యూనిట్లకు సబ్సిడీ ప్రోత్సాహకాలు కొరకు వచ్చిన 36 ధరఖాస్తుల పై వెంటనే చర్యలు తీసుకొని సబ్సిడీలు అందించాలన్నారు. పరవాడ నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియాలో అవసరమైన అనుమతులు పొందకుండానే బొగ్గు ప్రాసెసింగ్, హ్యాండ్లింగ్ చేస్తూ కాలుష్యం సృష్టిస్తూ, పరిసర పరిశ్రమలకు యిబ్బంది కలిగిస్తున్న మెస్సర్స్ ఎస్. సుధాకర్, మెస్సర్స్ వేద ప్రియ రిసోర్సెస్ పరిశ్రమల పై విచారణ నిర్వహించి ఎపిఐఐసి నియమాలు, పర్యావరణ చట్టాలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ, పరిశ్రమల శాఖల అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు జనరల్ మేనేజరు పి.కె.పి. ప్రసాద్, ఎల్.డి.ఎం.కె. సత్యనారాయణ, కమిటీ సభ్యులు, మైనింగ్, విద్యుత్, జిఎస్టీ, ఎపిఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## గవర్నర్ ప్రసంగం 'విజన్ 2047'కు మార్గదర్శకం

- అసెంబ్లీలో యార్లగడ్డ వెంకట్రావ్.



**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** అసెంబ్లీ లో రెండో రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అసెంబ్లీలో కీలక ప్రసంగం చేశారు. గవర్నర్ ప్రసంగం కేవలం ఒక ప్రకటన కాదని, అది 'విజన్ 2047' దిశగా రాష్ట్రం సాగాల్సిన స్పష్ట మైన మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో నెలకొన్న అంధకారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూ, కేవలం 20 నెలల్లోనే రూ.4,498 కోట్ల విద్యుత్ బకాయిలను చెల్లించడంతో పాటు విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి 13.25 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 16 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి వంటి మూడు ప్రధాన అభివృద్ధి కారిడార్ల ద్వారా రాష్ట్ర ప్రగతిని పరుగులు తీయిస్తున్నామని, అమరావతిని శాశ్వత రాజధానిగా పునరుద్ధరించడమే కాకుండా పోలవరం పనులను వేగవంతం చేశామని గుర్తు చేశారు. పారిశ్రామిక రంగంలో 8.74 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, క్వాంటం వ్యాలీ, ఏఐ డ్రోన్ స్కిల్ సెంటర్ల ఏర్పాటు భవిష్యత్తు అవసరాలకు నిదర్శనమని వెంకట్రావ్ కొనియాడారు. గతంలో వివాదాస్పద మైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భరోసా కల్పించామని, శాంతి భద్రతల పరి రక్షణ ద్వారా పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంచామని ఆయన చెప్పారు. మొత్తానికి ఈ ప్రభుత్వం సంక్షేమంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలన లోని అనిశ్చితికి తెరదించుతూ, ప్రస్తుత ప్రభుత్వం స్థిరత్వం, అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోందని గత ప్రభుత్వ హయాంలో ఆడంబరపు ప్రకటనలు తప్ప, ఆచరణలో లోపాలు స్పష్టంగా కనిపించేవని విమర్శించారు. ముఖ్యంగా ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక ఇబ్బంది పడటం, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు పరిమితం చేయడం వంటి చర్యలు రాష్ట్ర ప్రగతిని కుంటుపరిచాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 18 మెడికల్ కాలేజీలు నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోగా, అభివృద్ధి పనుల కంటే సలహాదారుల వ్యవస్థకే వందల కోట్లు ఖర్చు చేయడం విమర్శలకు దారితీసిందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో జరిగిన జాప్యం వల్ల ప్రాజెక్టు వ్యయం రెట్టింపు అయ్యే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఆలస్యమైతే అయ్యే నష్టాన్ని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి గుర్తించకపోవడం రాష్ట్రానికి తీరని లోటుగా మారిందన్నారు. అయితే, నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ప్రభుత్వ నిర్ణయాల్లో స్పష్టత, అమలులో వేగం కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా అభివృద్ధి, ఉపాధి కల్పన మరియు బాధ్యతాయుతమైన పాలనను అందిస్తూ ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని ఈ ప్రభుత్వం తిరిగి సంపాదిస్తోందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సైతం ఇదే అభివృద్ధి దిశగా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు.

# పిఠాపురం చిన్నారులకు అండగా నిలిచిన నర్సింగరావు



**పిఠాపురం, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** నియోజకవర్గం లోని మాధవపురం గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా నిలిచిన పెందుర్తి నియోజకవర్గం, పరవాడ మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరణం నర్సింగరావు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమను ఆదుకోవాలని పిల్లలు నెట్టింట వీడియో విడుదల చేయగా వీడియో చుసిన నర్సింగరావు వ్యక్తిగతంగా స్పందించారు. జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమత్రి పవన్ కళ్యాణ్
ఆశయాలు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అడుగుజాడల్లో నడుస్తూ కరణం నర్సింగరావు మరొకసారి మానవత్వం చాటుతూ, గురువారం ఉదయం పిఠాపురం వెళ్లి చిన్నారులకు ఒక నెలకి సరిపడా నిత్యావసర వస్తువులు, అలాగే 20,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కరణం నర్సింగరావు మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉంటాను అని మాట ఇచ్చారు. సహృదయం కలిగిన వారందరూ ఈ చిన్నారులకు ఆర్థిక సహాయం అందించాలి అని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి దాలిబోయిన దేముడు, సిహెచ్ నాగరాజు, బలిరెడ్డి అప్పారావు ( కేబుల్ ), బలిరెడ్డి సతీష్, దుప్పడ ప్రవీణ్ పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి





- ట్రాఫిక్ సమస్యను, పార్కింగ్ సమస్యలను పరిష్కరించాలి.
- ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలు.
- జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ని కోరిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

**దెందులూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే పుణ్యక్షేత్రం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరు గాంచిన ప్రముఖ దైవ పుణ్యక్షేత్రం బలివే అని, రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల నుంచే కాకుండా, ఇతర జిల్లాల నుంచి, తెలంగాణ ప్రాంతం నుంచి కూడా భక్తులు స్వామివారి దర్శనానికి వస్తారు అన్నారు. ఈ నేపథ్యంలో శివరాత్రి ఉత్సవాలను ఎటువంటి ఆటంకం లేకుండా ఘనంగా నిర్వహించేలా అన్ని విభాగాల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, గతంలో జరిగిన పొరపాట్లను సమీక్షించు కొని వాటిని పునరావృతం కాకుండా ఆయా శాఖల అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. శివరాత్రి బందోబస్తు నిమిత్తం అదనపు బలగాలను కూడా కేటాయించాలని ఇటీవల ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ ని కూడా కోరడం జరిగిందని, అదే విధంగా బలివే పుణ్యక్షేత్రం వద్ద బందోబస్తును పటిష్టంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ని కూడా కోరడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ అధికారుల నుంచి సిబ్బంది వరకు, అలాగే వాలంటీర్లు సహా ప్రతి ఒక్కరూ కూడా తమ గుర్తింపు కార్డులను సుస్పష్టంగా ధరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందని, పార్కింగ్ కేటాయింపుల విషయంలో భక్తులకు త్రాగునీరు, ప్రసాదాల పంపిణీ అంశంలో అదేవిధంగా పారిశుధ్య నిర్వహణ అంశంలో, ఎక్కడా కూడా రద్దీ ఏర్పడ కుండా ఉత్సవాలు నిర్వహించే అంశంలో ఈ విధంగా ప్రతి అంశంలో ముందస్తుగా ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వివిధ శాఖల అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, పెదవేగి ఎమ్మార్వో భ్రమరాంబ, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.



# బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి డిమాండ్.

**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** లంకెలపాలెం సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం లంకెలపాలెం పరవాడ బ్రిడ్జి పై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సమ్మె కార్మికులు వేతనాలు కోసం కాదని, దేశాన్ని రక్షించడానికి, కార్మిక చట్టాలను రక్షించుకోవడానికి చేసే పోరాటమని గనిశెట్టి గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేక చర్యలకు మోదీ సర్కార్ దిగజారిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా మార్చే చర్య అన్నారు. అనేక దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో కార్మిక హక్కులను అణిచివేయడానికి ఈ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. దీనివలన కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలకు కేంద్రం బలహీన పరచడమే అన్నారు. కార్మికులకు పని గంటలు 12 గంటలకు పెంచే ప్రణాళికలు చేయడం దుర్మార్గం అన్నారు. అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను మోదీ ప్రభుత్వం ఉల్లంఘించడమే అని గనిశెట్టి విమర్శించారు. పరిశ్రమల్లో పని గంటలు పెంచడం కార్మికుల ఆరోగ్యాలను నాశనం చేయడమే అవుతుంది అన్నారు. బ్రిటిష్ కాలం నుండి భారత కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించాలని కాలరాయాలని చూస్తే కార్మిక వర్గం చూస్తూ సాహించదని గనిశెట్టి హెచ్చరించారు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, వైయస్సార్ పార్టీలు కేంద్ర మోదీ ప్రభుత్వానికి కార్మిక చట్టాలు సవరించిన చట్టాలను తీసివేసిన మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక వర్గం వైపు ఉంటారా కార్పొరేట్ సంస్థలు పక్కన ఉంటారు ఈ రాజకీయ పార్టీలు తేల్చుకోవాలని గనిశెట్టి అన్నారు. సమ్మెలో ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరవాడ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కార్మికులు, ముఠా కార్మికులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మినీ వ్యాన్ డ్రైవర్లు, సిఐటియు నాయకులు టీ మల్లేశ్వరరావు, దేవకిషోర్, లక్ష్మణరావు, కృష్ణ, వెంకట్రావు, చిన్నారావు, రమణ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్వెస్టర్లను ముంచేసిన టీసీఎస్, ఇన్ఫీ సహా ఐటీ స్టాక్స్ పతనం


**ఒక్కరోజే 3 లక్షల కోట్లు నష్టం.. సెన్సెక్స్ భారీ పతనం.**

**బిజినెస్ డెస్క్:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం రోజు భారీ నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా దేశీయ ఐటీ కంపెనీలు టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు భారీగా పడిపోవడం తీవ్ర ప్రభావం చూపింది. ఐటీ స్టాక్స్ కుప్పకూలడంతో ఈరోజు మదుపరుల సంపద రూ. 3 లక్షల కోట్ల మేర ఆవిరైంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 12 వ తేదీన మార్కెట్ పరిస్థితుల గురించి తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ నష్టాలతో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ రంగం లోని షేర్లలో అమ్మకాలు సూచీల పై తీవ్ర ఒత్తిడి కలిగించాయి. అమెరికాలో జనవరి నెలకు సంబంధించి అంచనాలను మించి మెరుగైన జాబ్స్ డేటా వెలువడడం భారతీయ మార్కెట్ల పై ప్రతికూల ప్రభావం చూపించింది. మెరుగైన జాబ్స్ డేటా కారణంగా ఇప్పట్లో ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చనే అంచాలను మదుపరుల సెంటిమెంటును దెబ్బతీసిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీనికి తోడు ఐటీ రంగంలోని కంపెనీల షేర్లను ఏఐ భయాలు వెంటాడడం సూచీల పతనానికి కారణమైంది. ఇటీవల వరుస లాభాలు అందుకున్న క్రమంలో గరిష్ఠాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడమూ సూచీలపై ఒత్తిడి పెంచిందని చెప్పవచ్చు. ఐటీ స్టాక్స్‌ను ఏఐ టూల్ ఆంత్రోపిక్ భయాలు వెంటాడుతునే ఉన్నాయి. దీనికి తోడు అమెరికాలో మెరుగైన జాబ్స్ డేటా వెలువడడం సైతం ఐటీ షేర్ల పై ప్రతికూలంగా ప్రభావం చూపించింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించకపోతే అమెరికన్ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకుంటాయి. దీంతో మన ఐటీ కంపెనీలకు వచ్చే ఆర్డర్లు తగ్గిపోవచ్చు. ఈ కారణంగా మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. టీసీఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ వంటి షేర్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. టీసీఎస్ ఈరోజు 5.77 శాతం మేర పడిపోయింది. అలాగే టెక్ మహీంద్రా షేరు 6.40 శాతం నష్టపోయింది. ఇన్ఫోసిస్ సైతం 6 శాతం మేర పడింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు 5.20 శాతం మేర తగ్గింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 5 శాతం మేర పతనమైంది. బీఎస్ఈలో ఇన్వెస్టర్ల సంపదగా భావించే నమోదిత కంపెనీల విలువ రూ. 3 లక్షల కోట్లు పడిపోయింది.ఈ రోజు స్టాక్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఉదయం 83,968 పాయింట్ల వద్ద నష్టాల్లో ట్రేడింగ్ మొదలు




పెట్టింది. ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 83,516 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్ చివరకు 558.72 పాయింట్ల నష్టంతో 83,674 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 50 ఇండెక్స్ 146.65 పాయింట్లు నష్టపోయి 25,807.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి విలువ ఈరోజు 90.61 స్థాయిలో ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, ఎం అండ్ ఎం షేర్లు భారీగా నష్టోయాయి. మరోవైపు బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, ఎస్‌బీఐ వంటి షేర్లు లాభపడ్డాయి.

# డాక్టర్ పీవీ పార్థసారథి అడిగి ప్రశ్నలకు జవాబు ఇచ్చిన సవిత



**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:**గత ప్రభుత్వంలో 6 నెలల పాటు డైట్ ఛార్జీలు చెల్లించని విషయం నిజమేనా, గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల డైట్ బకాయిలు చెల్లించిన విషయం వాస్తవమేనా, రాయలసీమలో ఎంజేపీ స్కూళ్ల సీట్లకు డిమాండ్ ఎక్కువగా ఉన్న విషయం వాస్తవమేనా, కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత గురుకులాల్లో చేపట్టిన అభివృద్ధి పనులతో అడ్మిషన్లు పెరిగాయా...? అని ఆదోని శాసన సభ్యులు డాక్టర్ పీవీ పార్థసారథి అడిగి ప్రశ్నలకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి ఎస్.సవిత అసెంబ్లీ సమావేశంలో సమాధానమిచ్చారు. గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించిన విషయం వాస్తవమే అన్నారు. గత ప్రభుత్వం.. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో కనీస మరమ్మతులు చేయకపోవడంతో బీసీ బిడ్డలు తీవ్ర ఇబ్బందులు పాలైయ్యారు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీ హాస్టళ్లు, గురుకులాల మరమ్మతులకు నిధులు మంజూరు చేశాం అన్నారు. కొందరు శాసన సభ్యులు సైతం సొంత నిధులతో బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో మరమ్మతులు చేయించారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, ఆహారం అందించడంతో పాటు సౌకర్యాలు కూడా అందిస్తున్నాం,

సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, యూపీఎస్ లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశాం. రాయలసీమ, శ్రీకాకుళం వంటి ప్రాంతాల్లో ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటుకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాం.

రాష్ట్రంలో కొత్తగా 10 బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటు చేయబోతున్నాం అని, 2014-19లో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎంజేపీ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు రూ.80 కోట్లు మంజూరు చేశాం అన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల సన్నబియ్యంతో నాణ్య మైన భోజనం అందిస్తున్నాం అన్నారు.

కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఎంజేపీ స్కూళ్లలో సీట్ల కోసం డిమాండ్ ఉంది, అడ్మిషన్ల పెంపుదలకు కృషి చేస్తున్నాం అని మంత్రి సవిత సమాధానం చెప్పారు.

## 87వ వార్డ్ లో ఫుట్ పాత్ పనులు ప్రారంభం.

పరిశీలించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్)





**గాజువాక, పెన్ సత్తా, ఫిబ్రవరి 12:** నియోజకవర్గం 87 వ వార్డ్ పరిధి వడ్లపూడి ప్రాంతంలో ఫుట్ పాత్ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ పనులను రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం జగన్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ హైవే నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు ఇరు వైపులా ఫుట్ పాత్ పనులకు జీవీఎంసీ నిధులు మంజూరు చేయించు కోవడం జరిగింది. అందులో భాగంగా వడ్లపూడి హైవే నుండి పనులు ప్రారంభం అయ్యాయని, సంబంధిత అధికారులను కలిసి పనుల పట్ల నాణ్యత తగ్గకుండా పనులు పూర్తి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, కడుపుట్ల శ్రీను, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 5 ఏళ్లకే లక్షకు రూ.48 లక్షలు.. రూ.1 నుంచి రూ.67కు షేర్ ధర

**బిజినెస్ డెస్క్:** స్టాక్ మార్కెట్లో కొన్ని స్టాక్స్ ఊహించని విధంగా లాభాలు అందిస్తుంటాయి. అలాంటి వాటిల్లో పెన్నీ స్టాక్స్ ఎక్కువగా కనిపిస్తుంటాయి. అలాంటి ఓ పెన్నీ స్టాక్ తమ ఇన్వెస్టర్ల తలరాతనే మార్చేసింది. కేవలం 5 సంవత్సరాల కాలంలోనే లక్ష రూపాయల పెట్టుబడిని రూ. 48 లక్షలకు పైగా చేసింది. రూ. 1.38 నుంచి రూ. 67 స్థాయికి పెరిగింది. ఈ స్టాక్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్లో సరైన స్టాక్ ను ఎంచుకోగలిగితే చాలా తక్కువ సమయం లోనే హైరిటర్న్స్ అందుకోవచ్చు. ఈ విషయాన్ని చాలా స్టాక్స్ నిరూపించాయి. చాలా వరకు పెన్నీ స్టాక్స్‌లో ఒక్కసారిగా భారీగా పెరగడం, అదే స్థాయిలో తగ్గడం వంటివి జరుగుతుంటాయి. అప్రమత్తంగా లేకపోతే కొన్నిసార్లు భారీగా నష్టపోయే ప్రమాదమూ ఉంటుంది. అయితే, ఓ స్టాక్ మాత్రం కేవలం 5 సంవత్సరాల్లోనే తమ ఇన్వెస్టర్లను మిలియనీర్లను చేసేసింది. తక్కువ పెట్టుబడితోనే హైరిటర్న్స్ ఇచ్చింది. అదే ఆర్‌డీబీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ లిమిటెడ్. ఇది ఒక పెన్నీ స్టాక్. ఊహించని విధంగా రిటర్న్స్ ఇచ్చింది. ఆర్‌డీబీ గ్రూప్‌లో ఫ్లాగ్‌షిప్ కంపెనీగా ఉన్న ఆర్‌డీపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ పవర్ 2010 లో ఆర్‌డీబీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను కొనుగోలసు చేసిన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ కంపెనీ స్టాక్స్ స్థిరంగా పెరుగుతూ వస్తున్నాయి. అయితే, గత కొద్ది నెలల్లో భారీగా తగ్గినప్పటికీ దీర్ఘకాలంలో హైరిటర్న్స్ అందించాయి. ఇటీవలి కాలంలో భారత స్టాక్ మార్కెట్లలో అతిపెద్ద సంపద సృష్టించిన స్టాక్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ కంపెనీ స్టాక్ 2024, సెప్టెంబర్ నుంచి భారీ ర్యాలీ చేసింది. జనవరి 2025 వరకు ఈ స్టాక్ ర్యాలీ కొనసాగింది. దీంతో నాలుగు నెలల్లోనే 132 శాతం లాభ పడింది. ఈ సమయంలోనే సరికొత్త రికార్డ్ స్థాయి రూ. 92 ను తాకింది. అలాగే కంపెనీ మార్కెట్ విలువ సైతం భారీగా పెరిగింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ రూ. 1324 కోట్లుగా ఉంది. ఆర్‌డీబీ ఇన్‌ఫ్రా అండ్ పవర్ షేరు 2010 లో లిస్టింగ్ అయింది. 2024 వరకు స్థిరంగా పెరుగుతూ వస్తోంది. మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నా ఈ స్టాక్ మాత్రం మంచి రిటర్న్స్ ఇచ్చిందని చెప్పవచ్చు. 5 సంవత్సరాల క్రితం ఈ స్టాక్ రూ. 1.38 వద్ద ఉండగా ఆ తర్వాత పరుగులు పెట్టింది. ప్రస్తుతం ఈ స్టాక్ రూ. 67 స్థాయిలో ట్రేడవుతోంది. అంటే ఈ 5 ఏళ్లలోనే 4755 శాతం మేర లాభపడింది. ఐదేళ్ల క్రితం లక్ష రూపాయలు పెట్టి షేర్లు కొనుగోలు చేసి ఇప్పటి వరకు కొనసాగి ఉంటే ఇప్పుడు ఆ షేర్ల విలువ రూ. 48.55 లక్షలుగా ఉంటుంది. రిటైల్ ఇన్వెస్టర్లకు భారీ లాభాలు వచ్చాయని చెప్పవచ్చు. ఈ కంపెనీలో రిటైల్ ఇన్వెస్టర్ల వాటా 29.5 శాతంగా ఉంది.



పెన్ సత్తా ఎడిటోరియల్

# యువతకేదీ భరోసా?

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా 2026–27 బడ్జెట్ కేటాయింపులు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతూ చెప్పిన మాట. అ అంశాలనే ప్రధాని మోడీ ప్రస్తావించారు. ఈ బడ్జెట్‌లో యువజన సంక్షేమం, క్రీడల అభివృద్ధికి మొత్తం ఇరవై ఐదు కేటగిరిల వారిగా రూ. 4,479.88 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోల్చితే కొద్దిగా పెరిగినట్లు కనిపించినా అవి నామమాత్రమే. ఈ బడ్జెట్‌లో రూ.500 కోట్లు క్రీడా వస్తువుల తయారీకి ప్రత్యేకంగా కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఈ కొద్దిపాటి బడ్జెట్ కేటాయింపులతోనే, యువశక్తిని ఎలా పరుగులు పెట్టిస్తారో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి? ముఖ్యంగా క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. క్రీడారంగం క్రమంగా భారీ స్థాయిలో ఉపాధి కల్పించే రంగంగా మారుతోందని, అందుకు ఖేలో ఇండియా మిషన్ ద్వారా సాకారం చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ట్రైనింగ్, కోచింగ్, క్రీడాపోటీల నిర్వహణ, క్రీడారంగంలో మౌలిక వసతుల కల్పన, క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పించడం 'ఖేలో ఇండియా మిషన్' లక్ష్యంగా ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఈ రంగానికి 2025–26 బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించి, 700 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చూపించింది. మిగతా రూ.300 ఎక్కడి దారి మళ్లించింది? దాని గురించి చెప్పలేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెబుతున్న ఖేలో ఇండియా మిషన్‌కు 974 కోట్లు కేటాయించింది. గత బడ్జెట్‌లో కామన్వెల్త్ క్రీడలకు 28కోట్లు కేటాయించగా ఈసారి బడ్జెట్లో దాన్ని యాభై కోట్లకు పెంచినట్లు చూపింది. నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ పథకానికి గత బడ్జెట్‌లో 42 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం కోటి రూపాయలతో సరిపెట్టింది. నెహ్రు యువకేంద్రాల ప్రాధాన్యతను ప్రభుత్వం విస్మరించింది. మేరా యువభారత్ స్కీంకు 655 కోట్లు కేటాయింపులు చూపింది. నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 78.64 కోట్లు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో కేవలం 46.98 కోట్లకు పరిమితం చేసింది. ఈ బడ్జెట్ కేటాయింపులు ప్రపంచవ్యాప్తంగా క్రీడారంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కొనేందుకు, దేశంలో సమగ్ర క్రీడా విధానాన్ని అమలు చేసేందుకు సరిపోవు. క్రీడల్లో, పథకాల్లో ప్రపంచ దేశాలతో పోటీపడటంలో మన దేశం అట్టడుగు స్థానంలో ఉంటుంది. ఒలంపిక్స్‌లో అత్యధిక పథకాలు సాధించిన దేశంగా యూఎస్ఏ అగ్రభాగంలో నిలిచింది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఒలంపిక్స్ క్రీడల్లో 2,629 పథకాలు సాధించింది. రెండో స్థానంలో రష్యా,సోయట్ యూనియన్ దేశాలు 1010, బ్రిటన్ 916, చైనా 636, ఫ్రాన్స్ 751, ఇటలీ 618, జర్మనీ 655, హంగేరి 511, జపాన్ 497, ఆస్ట్రేలియా 547. భారత్ 56 వ స్థానంలో ఉంది. యువతీ యువకులు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో మరింత ముందుకు వెళ్లడమే దేశాభివృద్ధికి సూచిక.

నేడు దేశంలో విపరీతంగా పెరుగుతున్న నిరుద్యోగం, క్షీణిస్తున్న ఉపాధి అవకాశాలు, ప్రభుత్వరంగ సంస్థల్లో త్వరతిగతిన ఉద్యోగాల భర్తీ వంటి అంశాల గురించి బడ్జెట్‌లో ఏమాత్రం ప్రస్తావించలేదు. 2014లో మొదటిసారి బీజేపీ అధికారం చేపట్టకు ముందు దేశ యువతకు చేసిన వాగ్దానం, ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనీ, ఆ లెక్కన ఇప్పటివరకు 24 కోట్ల ఉద్యోగాలు భర్తీచేయాల్సి ఉంది. మరి ఆ వాగ్దానం ఎక్కడికి పోయింది? మేకిన్ ఇండియా, మెడ్ ఇన్ ఇండియా,స్కిల్ ఇండియా, స్టార్ట్ అఫ్ ఇండియా అంటూ హడావుడిచేస్తున్న ప్రభుత్వం, ఈ బడ్జెట్ సందర్భంలో కనీస ప్రస్తావన చేయకపోవడం నిరుద్యోగుల్ని మోసం చేయడమే. దేశంలోయేటేటా నిరుద్యోగం పెరుగుతోందని అనేక సర్వేలు వెల్లడిస్తున్నవి. సెంటర్ ఫర్ మానిటరింగ్ నివేదిక (సీఎంఐఈ) లెక్కల ప్రకారం దేశంలో పట్టణ ప్రాంతా ల్లో 7.8 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 8.6 శాతం నిరుద్యోగిత రెగ్యులర్‌గా పెరుగుతుందని వెల్లడిం చింది. కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి మార్గాలు లేక అనేక అవస్తలు పడుతున్నది కళ్లముందు కనిపిస్తున్నదే. అందుకు కారణం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రయివేటుపరం చేసి, కార్పొరేట్ సంస్థలకు అప్పగించిన ఫలితం. బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, అగ్రికల్చర్,రక్షణ రంగం తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షలాది పోస్టులు సంవత్సరాల తరబడి భర్తీకి నోచుకోవడం లేదు. ప్రభుత్వం కూడా నిర్దిష్ట ప్రణాళికతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధి చూపడం లేదు. ఆయా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలకు నోటిఫికేషన్లు వేసినప్పుడు పరిమిత సంఖ్యలో ఉన్న పోస్టులకు వేలల్లో,లక్షల్లో యువత పోటీ పడుతున్న తీరే దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగితకు ప్రత్యక్ష ఉదాహ రణ. ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోందని, యువశక్తి బలోపేతమవుతుందని చెప్పడం కాదు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి, వలసలు నివారించడం ప్రభుత్వ కర్తవ్యం. ఇతర దేశాలపై ఆధారపడకుండా చూడట నిరుద్యోగానికి పరిష్కారం. ఈ పనిచేయకుండా సర్కార్ ఎన్ని కబుర్లు చెప్పినా ఉపయోగం ఉండదు. పాలక వర్గాల విధానాలపై యువత నిరసన స్వరం మరింత పెంచాలి.

# చపాతీలను నేరుగా మంటపై కాల్చి తింటే క్యాన్సర్ వస్తుందా?



భారతీయ ఆహారంలో చపాతీ ముఖ్యమైనది. ఎక్కువ మంది ఉత్తర భారతదేశంలో, కొంతమంది దక్షిణ భారతదేశంలో కూడా చపాతీ తింటారు. చాలామంది చపాతీలను డైరెక్ట్ మంటపై కాల్చి తింటారు, ఇది ప్రత్యేక రుచి ఇస్తుంది. కానీ నల్లటి మచ్చలు ఏర్పడితే, క్యాన్సర్ వచ్చే అనుమానం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారతీయ ఆహార పదార్థాలలో చపాతీ కూడా ముఖ్యమైనది. ఉత్తర భారతదేశంలోనే ఎక్కువగా చపాతీ తింటారు. కానీ, దక్షిణ భారతదేశంలోనూ ఇది ప్రధాన ఆహార పదార్థాలలో ఒకటిగా ఉంది. ఎక్కువగా రాత్రి సమయంలో చపాతీని ఇక్కడ తీసుకుంటారు. అయితే, చపాతీ చేసే విధానాలు కొన్ని భిన్నంగా ఉంటాయి. చపాతీలు/రోటీలను చేసేందుకు ఎక్కువగా పెనం వాడతారు. కానీ, కొందరు మాత్రం డైరెక్టుగా పొయ్యి లేదా గ్యాస్ స్టవ్‌పైనే కాలుస్తూ ఉంటారు. నేరుగా మంటపైనే రోటీని కాల్చితే అదో రకమైన రుచి ఉంటుంది. ఈ టేస్ట్‌ను చాలా మంది ఇష్టపడి తింటూంటారు. అయితే, ఇలా చపాతీలను లేదా రోటీలను కాల్చినప్పుడు వాటిపై బాగా కాలడంతో నల్లటి మచ్చలుగా ఏర్పడతాయి. కొంచెం బొగ్గులా ఉండే వీటిని తీసుకుంటే క్యాన్సర్ వస్తుందనే ప్రచారం కూడా ఉంది. అయితే, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ విషయం గురించిన వాస్తవాలను ఇప్పుడు తెలుసుకుందాం. గురుగ్రామ్‌లోని నారాయణ హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ దేబాషిష్ చౌదరి ఈ ఆందోళనను శాస్త్రీయ పరంగా వివరించారు. మంటలో కాలిన చపాతీ/రోటీ.. ఎందుకు అనారోగ్యం కలిగిస్తుంది?.. చపాతీ నేరుగా మంటలో ఉడికినప్పుడు నల్లటి మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు రుచి కోసం కొంత మంది ఆస్వాదిస్తారు, కానీ ఎక్కువ వేడిలో వండినప్పుడు కొంత రసాయనాలు, పాలీసైక్లిక్ ఆర్పొమాటిక్ హైడ్రోకార్బన్లు, అక్రిలామైడ్ వంటి పదార్థాలు ఉత్పన్నమవుతాయి. ఇవి అధిక పరిమాణంలో, తరచుగా తినడం వల్ల క్యాన్సర్ ప్రమాదంతో సంబంధం కలిగే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యాన్సర్‌కు నేరుగా సంబంధముందా?.. "నేరుగా మంటపై చపాతీ కాల్చడం, క్యాన్సర్ మధ్య ప్రత్యక్ష సంబంధం లేదు. క్యాన్సర్ ఒక సంక్లిష్ట వ్యాధి. పొగాకు, మద్యం, ఒత్తిడి, జీవనశైలి, అసమతుల్య ఆహారం వంటి అనేక కారణాలు ప్రభావితం చేస్తాయి. ఒక్క చపాతీ అలవాటు కారణం కాదు." అని డాక్టర్ చౌదరి స్పష్టం చేశారు. ఎంత తింటే ప్రమాదం.. చిన్న కాలిన మచ్చలున్న చపాతీని అప్పుడప్పుడు తినడం ప్రమాదకరం కాదు. ఒకేసారి ఎక్కువగా, తరచుగా, కాలిన చపాతీ/ఫుడ్ తీసుకోవడం వల్ల సమస్య మొదలవుతుంది. చపాతీ కాలిన మచ్చలు పెద్ద సమస్య కాదు కానీ.. ధూమపానం, ప్రాసెస్ చేసిన ఆహారం, ఎక్కువ చక్కెర, వ్యాయామం లేకపోవడం, నిద్రలేమి, దీర్ఘకాలిక ఒత్తిడి.. ఇవే ప్రధాన క్యాన్సర్ కారణాలు. అందుకే ఒకటి రెండు సార్లు ఇలాంటి చపాతీలు తినడం అంత హానికరమేమీ కాదని అన్నారు. గ్యాస్ మంటపై నేరుగా వండిన చపాతీని క్యాన్సర్ కలిగించే ఆహారంగా చూడవద్దు. మితమైన వినియోగం సురక్షితం. ఎక్కువగా కాలిన ఆహారాన్ని తరచుగా తీసుకోవడాన్ని మాత్రం పరిమితం చేయాలి. వంట పద్ధతులను సందేహం కాకుండా సమతుల్యతతో చూడండి. వైవిధ్యమైన ఆహారం, శారీరక చురుకుదనం, నిరూపిత ప్రమాదకారకాలను నివారించడం.. ఆరోగ్యకరమైన జీవనశైలికి ముఖ్యమైన వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఎండు మాంసం కూర ఇలా చేస్తే.. ఎవరైనా ఆహా ఓహో అంటూ తినాల్సిందే!



ఎండు మాంసం కర్రీ గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. పల్లెటూరిలో ఈ కూరను ఎక్కువగా చేసుకుని తింటారు. కొందరు దీనిని వట్టి తునకలు అని కూడా అంటారు. తెలిసిందే కదా మటన్ కి ఉప్పు, పసుపు పట్టించి చేసే కూరనే ఎండు మాంసం కూర. ఇది తెలుగు రాష్ట్రాల్లో చాలా ఫేమస్. ఎండు మాంసం కూరను అన్నం, చపాతీల్లో వేసుకుని తింటారు. బాలింతలకు ఇది సూపర్ ఫుడ్ అని చెప్పొచ్చు.

కావాల్సిన పదార్థాలు : పావు కిలో ఎండు మాంసం (మటన్), చిన్న ఉల్లిపాయలు, 2 పచ్చిమిర్చి, 2 టేబుల్ స్పూన్స్ అల్లం వెల్లుల్లి పేస్ట్, 2 టేబుల్ స్పూన్స్ కారం, అర టీ స్పూన్ పసుపు, అర టీ స్పూన్ ధనియాల పొడి, అర టీ స్పూన్ గరం మసాలా, 2 టేబుల్ స్పూన్స్ నూనె, 2 టేబుల్ స్పూన్స్ చింతపండు తీసుకోవాలి. ముందుగా ఎండు మాంసం ముక్కలను శుభ్రపరిచి, వాటిని వేడి నీటిలో 10 నిముషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వలన అవి తినడానికి మెత్తగా అవుతాయి. ఇక ఇప్పుడు పాన్ లో ఆయిల్ వేసి, పచ్చిమిర్చి, కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు వేసి రంగు మారే వరకు బాగా వేయించాలి. ఆ తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, నానబెట్టిన ఎండు మాంసం ముక్కలు వేసి 5 నిముషాల పాటు వేయించాలి. కొద్దీ సేపటికి కారం, రుచికి సరి పడినంత ఉప్పు వేయాలి. అంతే, ఎండు మాంసం కూర రెడీ.

# పాక్ కలరింగ్ మామూలుగా లేదుగా..!




ఓవైపు యుద్ధాలు.. ఇంకోవైపు కరువు కాటకాలు.. అన్నింటికీ మించి పేదరికం, అప్పుల కుప్పలు. ఇవన్నీ ఆ దేశంలో తాండవిస్తుంటే.. ఇంకోవైపు ఫ్యాషన్ షోలతో మా దేశం దూసుకుపోతోందని నమ్మించాలని చూస్తోంది దాయాది దేశం. లాహోర్‌లో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగిన ఒంంఓ ఫ్యాషన్ వీక్ జరిగింది. ఓవైపు యుద్ధాలు.. ఇంకోవైపు కరువు కాటకాలు.. అన్నింటికీ మించి పేదరికం, అప్పుల కుప్పలు. ఇవన్నీ ఆ దేశంలో తాండవిస్తుంటే.. ఇంకోవైపు ఫ్యాషన్ షోలతో మా దేశం దూసుకుపోతోందని నమ్మించాలని చూస్తోంది దాయాది దేశం. లాహోర్‌లో జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగిన ఒంంఓ ఫ్యాషన్ వీక్ జరిగింది. ఈ ఫ్యాషన్ వీక్‌లో పాకిస్తాన్‌కు చెందిన మోడల్స్ లేటెస్ట్ ట్రెండీ దుస్తులతో కనిపించారు. ఈ ఫ్యాషన్ వీక్ పాకిస్తాన్‌కు చాలా కీలకం. ఎందుకంటే పాక్‌లో ఉన్న ప్రముఖ డిజైనర్లు, టాప్ మోడల్స్‌తో తమ టాప్ కలెక్షన్స్‌ను ప్రదర్శించారు. ఈసారి కూడా ప్రముఖ మోడల్స్‌ను దించారు. తమ లేటెస్ట్ ట్రెండ్స్‌ను చూపించారు. చిట్టిపొట్టి దుస్తుల నుంచి.. బ్రైడల్ కలెక్షన్స్ వరకు మోడల్స్ ర్యాంప్‌పై వయ్యారంగా నడుస్తూ ప్రదర్శించారు. ఈ ఫ్యాషన్ వీక్‌ను 120 దేశాల్లో లైవ్ టెలికాస్ట్ చేసింది పాకిస్తాన్. ఎందుకంటే తమ దేశం గురించి గొప్పలు చెప్పకోడానికి ఏదో ఓటి చూపించుకోవాలిగా..! అదే లక్ష్యంతో ఫ్యాషన్ వీక్‌ను నిర్వహించింది. ఓవైపు బలూచిస్తాన్ తమ ఆర్మీపై విరుచుకుపడుతున్న సంగతిని పట్టించుకోవడంలేదు. ఆఫ్ఘనిస్తాన్ నిర్వహిస్తున్న మిషన్స్‌పైనా పెద్దగా పట్టింపులేదు. పైగా భారత్‌తో ఏళ్ల తరబడి కయ్యం పెట్టుకోవడం.. ఇప్పుడు క్రికెట్ దగ్గర తమ రాజకీయం చేస్తూ భారత్‌తో మ్యాచ్‌ను కూడా బాయ్‌కాట్ చేసింది పాకిస్తాన్. ఇన్ని తప్పులు, లోపాలు, దారుణాలు కప్పిబుచ్చుకునేందుకు ఇలాంటి ఫ్యాషన్ షోలను నిర్వహిస్తూ పైకి గంభీరాలకు పోతోంది. ఈ ఫ్యాషన్ షో? భారీ భద్రత నడుమ జరిగింది. ఎందుకంటే ఎక్కడి నుంచి ఏ ముష్కరుడు వచ్చి దాడులు చేస్తాడో అన్న భయం ప్రభుత్వంలో ఉంది. అసలే మహిళలపై కఠినంగా వ్యవహరించే గ్రూపులు చాలా ఉన్నాయి. అలాంటి వారి నుంచి రక్షించుకునేందుకు ఈ ఫ్యాషన్ వీక్‌ను భారీ భద్రత నడుమ నిర్వహించారు.

# ఆ నూనెలే గుండెలను కుళ్ల బొడుస్తున్నాయ్



తాజాగా చేసిన పరిశోధనల్లో ఆరోగ్య నిపుణులు నమ్మలేని నిజాలను బయట పెట్టారు. పెరుగుతున్న ఈ గుండెపోటు మరణాలకు క్వాలిటీ లేని వంట నూనెలే కారణమని తేల్చేసారు. తక్కువ ధరలో దొరికే నూనెల పైన కూడా ప్రభుత్వం టెస్ట్ లు చేసి, నాణ్యత లేకపోతే వెంటనే చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. ఇప్పటికే ఎంతో మంది గుండె పోటుతో మరణించారు. అయితే, ఇవి రోజు రోజుకు పెరుగుతున్నాయి. అసలు, వీరికి సడెన్ గా గుండె పోటు ఎందుకొచ్చిందో ఇంత వరకు సరైన కారణాలు బయటకు రాలేదు. మనం ఎంత నూనె వాడుతున్నాం అనే దానికంటే, నాణ్యత ఉన్నది వాడుతున్నామా? లేక నాణ్యత లేనిది వాడుతున్నామా? అనేది తెలుసుకోవడం ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే మనం వాడే ఏ ఒక్క నూనె కూడా మనకి అన్ని పోషకాలను అందించలేదు. కాబట్టి, నెలకి ఒకటి వాడుకోవడం బెటర్. లేదా అన్ని రకాల నూనెలను మిక్స్ చేసి వంటలకు వాడటం మంచిదని చెబుతున్నారు. మనం రోజూ వంటకు వాడే నూనెల్లో ఒమేగా–6 అధికంగా ఉంటుంది. మరి, దానికి తగ్గ ఒమేగా–3 ఫుడ్స్ ను బ్యాలెన్స్ చేయకపోతే గుండె జబ్బులు ఎక్కువుతాయనిఎం గట్టిగా హెచ్చరించారు. ఇప్పటి నుంచి వైద్యులు మందులతో పాటు వంట నూనె ఏది వాడాలో కూడా చెప్పాలని సూచించారు. దీని వలన కొలెస్ట్రాల్ లెవెల్స్ కూడా పెరగకుండా ఉంటాయని నిపుణులు వెల్లడించారు.

# టీ20 ప్రపంచకప్‌లో నమీబియాపై భారత్ ఘనవిజయం

**93 పరుగుల భారీ తేడాతో గెలుపొందిన టీమిండియా**
**అర్ధ సెంచరీలతో చెలరేగిన ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా**
**మూడు వికెట్లతో సత్తా చాటిన వరుణ్ చక్రవర్తి**
**210 పరుగుల లక్ష్య ఛేదనలో 116కే కుప్పకూలిన నమీబియా**

టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన గ్రూప్-ఎ మ్యాచ్‌లో నమీబియాపై 93 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమగ్ర ప్రదర్శన కనబరిచిన భారత్, ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది.

210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నమీబియా బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కేవలం 7 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి నమీబియా పతనాన్ని శాసించాడు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీయడంతో నమీబియా 18.2 ఓవర్లలో 116 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ విజయంతో భారత్ గ్రూప్‌లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన నమీబియా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్ ఇషాన్ కిషన్ (24 బంతుల్లో 61; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) విధ్వంసకర ఆరంభాన్ని ఇచ్చాడు. అతనికి సంజూ శాంసన్ (8 బంతుల్లో 22) కూడా తోడవడంతో పవర్‌ప్లేలోనే భారత్ స్కోరు పరుగులు పెట్టింది. మధ్యలో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ నెమ్మదిగా ఆడినా, చివర్లో హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 52; 4 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరు సాధించింది. నమీబియా బౌలర్లలో కెప్టెన్ గెరార్డ్ ఎరాస్మస్ 20 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో భారత్ కు ఇది వరుసగా రెండో విజయం. తొలి మ్యాచ్ లో భారత జట్టు అమెరికాపై నెగ్గడం తెలిసిందే. ఇక, తదుపరి మ్యాచ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో భారత్ ఈ నెల 15న తలపడనుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగే ఈ మ్యాచ్ పై క్రికెట్ ప్రపంచమంతా దృష్టి సారిస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఇటీవలి రాజకీయ పరిణామాలతో ఈ పోరుకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది.




# ఐశ్వరీ పసిడి గురి ఆసియా షూటింగ్



దిల్లీ: ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ సత్తా చాటాడు. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో అతడు స్వర్ణంతో మెరిశాడు. గురువారం ఫైనల్లో ఐశ్వరీ ప్రతాప్ (362) ప్రపంచ రికార్డు సృష్టిస్తూ అగ్రస్థానంలో నిలిచాడు. ఈ ఈవెంట్లో మిగతా రెండు పతకాలు భారత్‌కే దక్కాయి. నీరజ్ కుమార్ (361.8), అఖిల్ షెరోన్ (343.5) వరుసగా రజత, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో టీమ్ స్వర్ణం కూడా భారత్‌కే లభించింది. ఐశ్వరీ ప్రతాప్, నీరజ్, అఖిల్‌లతో కూడిన భారత బృందం (1769) అగ్రస్థానంలో నిలిచింది. జపాన్ (1764), కజకిస్థాన్ (1748) తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి. జూనియర్ పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో అడ్రియన్ కర్మాకర్ (353.2) స్వర్ణం కైవసం చేసుకున్నాడు. దిమిత్రి కిమ్ (కజకిస్థాన్, 348.5), మన్వేంద్ర సింగ్ (338.6) రజత, కాంస్య పతకాలు నెగ్గారు.

# సీనియర్స్ లో బాలయ్య ఒక్కడే అలా!



ఫిట్ నెస్ విషయంలో సెలబ్రిటీలు ఎంత కేర్ ఫుల్ గా ఉంటారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. రోజులో రెండు గంటలు తప్పక వ్యాయామానికి కేటాయిస్తారు. ఒకప్పుడు ఫిట్ నెస్ పరంగా బాలీవుడ్ తారలు హైలైట్ అయ్యేవారు. ఇప్పుడు వాళ్లను మించిన ఫిట్ నెస్ ఫ్రీక్ లుగా టాలీవుడ్ స్టార్లు తయారవుతున్నారు. ఫిట్ నెస్ విషయంలో ఎంత మాత్రం అజాగ్రత్తగా ఉండటం లేదు. కేవలం పాత్ర అవసరం మేరకే కాకుండా ఫిట్ నెస్ పై ప్రత్యేక శ్రద్దతో శ్రమిస్తున్నారు. దీంతో రెండు రకాల లాభాలు పొందుతున్నారు. మంచి ఆరోగ్యంతో పాటు కావాల్సిన లుక్ లోకి మారిపోతున్నారు. సీనియర్ హీరోలు వెంకటేష్, నాగార్జున ఈ విషయంలో ఎప్పటి నుంచో ముందుంటున్నారు. వెంకటేష్ మంచి బాడీషేప్ మెయింటెన్ చేయడం అన్నది కొన్ని దశాబ్దాలుగా జరుగుతోంది. ఇప్పటికీ నాగార్జున అదే స్మార్ట్ లుక్ లో అలరిస్తున్నారు. వీరిద్దరిని చూసి...ప్రత్యేకించి నాగార్జున స్పూర్తితో మెగాస్టార్ చిరంజీవి కూడా స్మార్ట్ లుక్ లోకి మారిపోయారు. ఇప్పటి వరకు లుక్ పరంగా పెద్దగా పట్టించుకోలేదు గానీ తాను కూడా మారాలని చిరంజీవి కసరత్తులు మొదలు పెట్టి రూపంలో చాలా మార్పులే తీసుకొచ్చారు. వింటేజ్ లుక్ లో వైరల్ అవుతోన్న చిరంజీవి తాజా ఫోటోలే అందుకు నిదర్శనం. ఈ స్మార్ట్ లుక్ లోనే శంకర ప్రసాద్ లో అలరించనున్నారు. ఇకపై అన్నయ్య ఇదే లుక్ ని మెయింటెన్ చేయాలని అభిమానులు కోరుతున్నారు. వాళ్ల కోరిక సహా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చిరు కసరత్తులు వదిలే ఛాన్సే ఉండదు. ఇక సీనియర్లలలో మిగిలింది ఎవరు? అంటే నటసింహ బాలకృష్ణ. ఇంత వరకూ బాలయ్య జిమ్ వీడియోలు ఎక్కడా బయటకు రాలేదు. ఫిట్ నెస్ పరంగా ఆయన ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు? అన్న డేటా కూడా లేదు. ఆన్ స్క్రీన్ పై బాలయ్య లుక్ కోసం ప్రత్యేక కసరత్తులు అవసరం లేదు. బాలయ్య స్వాగ్ తోనే చెల్లిపోతుంది. కానీ ఇంత వరకూ బాలయ్య లుక్ పరంగా మార్పులు తీసుకొచ్చే పాత్రల్లో కనిపించలేదు. ఆ జానర్ స్టోరీలు బాలయ్యకు రాకపోవడంతో? ఆయనా ఛాన్స్ తీసుకోలేదు. కానీ వస్తే బాలయ్య కూడా అంతకుమించి శ్రమిస్తారు. అతడెప్పుడు దర్శకుల హీరోనే. వెండి తెరపై దర్శకుల హీరోగా కనిపించడం కోసం ఎంతైనా కష్టపడతారు. మరి ఆ ఛాన్స్ 111వ సినిమాకు ఉంటుందా? ఉండదా? అన్నది చూడాలి. ఇప్పటికే గోపీచంద్ మలినేనితో 111వ చిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.



షెరీనా కపానీ కస్టమ్ క్రిమ్సన్ చీరలో సిమ్రాన్ కౌర్ మండిపడింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com